## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:183 | సోమవారం జనవరి 26, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## శుభాంశు శుక్లాకు అశోక చక్ర..!



భారత వ్యోమగామి శుభాంశు శుక్లా కు భారత సైనిక పురస్కారం అశోక చక్ర ను ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఈ నెల 26న దిల్లీలో జరగనున్న గణతంత్ర వేడుకల్లో ఈ అవార్డు ప్రదానం చేయనున్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లోకి వెళ్లిన తొలి భారతీయ వ్యోమగామిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించిన నేపథ్యంలో భారత ప్రభుత్వం శుక్లాకు ఈ పురస్కారాన్ని ప్రకటించినట్లు తెలుస్తోంది. పేజి 2లో ▶

## వాయుకాలుష్యం.. కోట్లాదిమందిపై భారం: రాహుల్ గాంధీ



వాయు కాలుష్యం సమస్య కారణంగా ప్రజలు భారీ మూల్యం చెల్లించుకుంటున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యంగా చిన్నారులు, వయోవృద్ధుల పరిస్థితి దారుణంగా ఉందని చెప్పారు. ఈ సంక్షభాన్ని విస్మరించకూడదని, మార్పు దిశగా మొదటి అడుగు మన గళాన్ని వినిపించడమేనని తెలిపారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా ఓ పోస్టు పెట్టారు."వాయు కాలుష్యం కారణంగా ఆరోగ్యం, ఆర్థిక రూపంలో ప్రజలు భారీ మూల్యం చెల్లించుకుంటున్నారు. పేజి 2లో ▶

# అనంతపురం ప్రజల శ్రమకు మోదీ అభినందనలు



- వర్షపాతం తక్కువగా ఉన్నా, నిరాశ చెందకుండా స్థానిక ప్రజలే స్వయంగా 10కి పైగా జలాశయాలను పునరుద్ధరించుకోవడం ఒక గొప్ప పాఠం.
- పర్యావరణ హితంగా 7 వేలకు పైగా మొక్కలు నాటడం ద్వారా వారు రాబోయే తరాలకు మంచి పునాది వేస్తున్నారు.
- మన స్టార్టప్‌లు, పరిశ్రమలు కేవలం వస్తువులను తయారు చేయడం మాత్రమే కాకుండా, 'నాణ్యత'లో ప్రపంచానికి బెంచ్‌మార్క్‌గా నిలవాలని ప్రధాని పిలుపునిచ్చారు.
- వస్త్రాలు, టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ ఇలా ఏ రంగమైనా "Zero Defect" లక్ష్యంగా ఉండాలని సూచించారు.

2లో

## ఎంపీలు పనితీరు మెరుగుపరుచుకోవాలి: సీఎం చంద్రబాబు



- అమరావతి: ఇప్పటికే రూ. 15,000 కోట్లు విడుదలయ్యాయని, రెండో విడతలో కూడా అంతే స్థాయిలో సాయం అందేలా చూడాలి.
- పోలవరం: 2027 నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాలనే లక్ష్యంతో కేంద్రం నుంచి పూర్తి సహకారం కోరాలి.
- విశాఖ రైల్వే జోన్, వెనుకబడిన జిల్లాలకు నిధులు, జాతీయ రహదారుల కేటాయింపులపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- కేంద్రంతో సానుకూల సంబంధాలు ఉన్నాయని, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులను సాధించుకోవడంలో ఎంపీలు లౌక్యంగా వ్యవహరించాలని బాబు సూచించారు.
- కేవలం అడగడమే కాదు, పనులు పూర్తి చేయించుకునే బాధ్యత ఎంపీలదేనని స్పష్టం చేశారు.

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఎంపీలకు శాఖల పరంగా కొన్ని అంశాలు అప్పగించినందున అందుకు తగ్గట్టుగా సన్నద్ధమై రావాలని సూచించారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై సానుకూలత ఉన్నందున ఎంపీలు దానిని అందిపుచ్చుకునేలా పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. రాష్ట్రానికి సాయం చేసే విషయంలో కేంద్రం సానుకూలంగా ఉన్నందున లౌక్యంగా పనులు పూర్తి చేసే బాధ్యత ఎంపీలు తీసుకోవాలని స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రయోజనాలకు సమగ్ర సమన్వయం కోసం వచ్చే పార్లమెంటరీ పార్టీ సమావేశానికి జనసేన, భాజపా ఎంపీలను ఆహ్వానిద్దామని చంద్రబాబు సూచించారు.

## నిజరూపం తేజోమయం..

### అరసవల్లిలో అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు





ఆదిత్య క్షత్రం వెలిగిపోయింది.. విశ్వకోటికి వెలుగునిచ్చే దినకరుడి పండగ మొదలైంది. అరసవల్లిలో రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతున్నాయి. ఓ వైపు సూర్యజయంతి.. మరోవైపు ఆదివారం.. ఈ పర్వదినాన ఆదినారాయణుడి నిజరూపాన్ని చూసి తరించేందుకు భక్తజనం పోటెత్తింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు శనివారం రాత్రి 9 గంటల నుంచే క్యూలైన్లలో నిరీక్షంచారు.

పేజి 2లో ▶

## సైట్ విజిట్ నిబంధన పెట్టిన అన్ని టెండర్లూ రద్దు చేయాలి: హరీశ్‌రావు



- నిబంధనల మార్పు: 2025 మే నెలలో తీసుకొచ్చిన 'సైట్ విజిట్ సర్టిఫికెట్ల నిబంధన కేవలం ముఖ్యమంత్రి బంధువులకు (సృజన్ రెడ్డి, శోధా కన్‌స్ట్రక్షన్) లబ్ధి చేకూర్చడానికేనని హరీశ్‌రావు ఆరోపించారు.
- పక్షపాతం: కావాల్సిన కంపెనీలకే సర్టిఫికెట్లు ఇస్తూ, జీసీసీ , మహాలక్ష్మ వంటి ఇతర కంపెనీలను టెండర్ల ప్రక్రియ నుంచి తప్పించారని పేర్కొన్నారు.
- టెండర్ల పద్ధతి: ప్రతి టెండర్‌లోనూ 'ప్లస్ టెన్ణ పద్ధతిని అనుసరిస్తూ అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు.

2లో

## ప్రియుడి కుటుంబంపై పెట్రోల్ పోసి..



గుంటూరు: ప్రియుడి కుటుంబంపై పెట్రోల్ పోసే క్రమంలో మంటల్లో చిక్కుకున్న మహిళ చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందింది. ప్రియుడిపై కోపంతో అతని కుటుంబ సభ్యులపై ఓ మహిళ పెట్రోలు పోసి నిప్పంటించిన ఘటన గుంటూరు జిల్లా చేబ్రోలు మండలంలోని సుద్దపల్లిలో శనివారం రాత్రి కలకలం రేపింది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. సుద్దపల్లికి చెందిన మల్లేష్‌కు తెనాలికి చెందిన దుర్గ అనే మహిళతో కొంతకాలంగా వివాహేతర సంబంధం ఉంది. అప్పటికే దుర్గకు వివాహమై ఒక కుమారుడు ఉన్నాడు. ఈ క్రమంలో కొద్దిరోజులుగా ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. పేజి 2లో ▶

## కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని దోచుకున్నారు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



- దోపిడీ ఆరోపణలు: గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుందని, ఆ దోపిడీ సొమ్ము పంచుకోవడంలో వచ్చిన విభేదాల వల్లే కేసీఆర్ కుటుంబం విచ్ఛిన్నమైందని సంచలన ఆరోపణ చేశారు.
- సింగరేణి అంశం: కొత్తగూడెం కేంద్రంగా మాట్లాడుతూ.. సింగరేణి సంస్థను గతంలో బీఆర్ఎస్ దోచుకుంటే, ఇప్పుడు కాంగ్రెస్ అదే బాటలో పయనిస్తోందని విమర్శించారు.

2లో

## నాంపల్లి అగ్నిప్రమాదం.. పరిహారం ప్రకటించిన ప్రభుత్వం



2లో

## అరసవల్లికి పోటెత్తిన భక్తజనం.. రద్దీ నియంత్రణకు అధికారుల కీలక నిర్ణయం



అరసవల్లి: రథసప్తమి సందర్భంగా అరసవల్లిలోని ఆదిత్యుని ఆలయానికి భక్తులు పోటెత్తారు. భక్తుల రద్దీ విపరీతంగా ఉండటంతో జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. టికెట్ల విక్రయం నిలిపివేసింది. ఇప్పటికే జారీ చేసిన అన్నిరకాల పాస్‌లను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. పేజి 2లో ▶

# ఆ భేటీ మాటేంటి?

గజం మిథ్య -- పలాయనం మిథ్య అంటారు. అధికారంలో ఉన్న వారిపై ప్రతిపక్షలు -- ప్రతిపక్షంలో ఉన్న వారిపై అధికార పక్షం చేసే ఆరోపణలు ఇప్పుడు ఇలాగే ఉంటున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆరోపణలు చేయడం, అధికారంలోకి రాగానే ఎదురుదాడి చేయడం రాజకీయ పక్షలకు అలవాటుగా మారింది. తెలంగాణ రాజకీయాలలో ఇప్పుడు ఇది స్పష్టంగా కనిపిస్తోంది. అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షంలోకి రాగానే ప్రభుత్వం తీసుకునే చర్యలను కక్ష సాధింపు చర్యలుగా పేర్కొంటూ రక్షణ పొందడం అలవాటుగా చేసుకున్నారు. పనిలో పనిగా దృష్టి మళ్లింపు రాజకీయాలను జోడిస్తారు. విచారణలు సాగుతూ ఉంటాయి. విషయం మాత్రం తేలదు. ఆరోపణలు ఆరోపణలుగానే మిగిలిపోతాయి. ఆధారాలు లభించిన సందర్భాలలో కూడా చర్యలు ఉండవు. తెలంగాణలో నైనీ కోల్ బ్లాక్ టెండర్ల వ్యవహారంతోపాటు కేసీఆర్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అంతకు ముందు ఫార్ములా --ఈ కారు రేసు వ్యవహారం, కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం కొంత కాలం హడావుడి సృష్టించాయి. ఫార్ములా--ఈ కారు రేసు వ్యవహారంపై అవినీతి నిరోధక శాఖ దర్యాప్తు ఏమైందో తెలియదు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని కేంద్రాన్ని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసి చేతులు దులుపుకొంది. సీబీఐ దర్యాప్తుపై కేంద్రం మౌనంగా ఉంటోంది. అంటే, వ్యవస్థలు తమకు తాముగా పనిచేయవని స్పష్టమవుతోంది. ఈ రెండు అంశాలలో అధికార దుర్వినియోగం జరిగిందన్నది వాస్తవం. అలాగే కేసీఆర్ జమానాలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నది కూడా వాస్తవం. అయినా దేనిపైనా చర్యలు ఉండవు. విషయ తీవ్రత ఎంతగా ఉన్నప్పటికీ ఇదంతా రాజకీయ కక్ష సాధింపులో భాగమంటూ అందుకు బాధ్యులైన రాజకీయ పార్టీలు ఆరోపణలను తేలికగా తీసి పారేస్తున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వాలు కూడా ఆయా అంశాలను రాజకీయ క్రీడలో భాగంగానే పరిగణిస్తున్నాయి.

**చర్యలు వదిలేసి ఎదురుదాడి...**

ఒకప్పుడు ప్రభుత్వంలో జరిగిన అవకతవకలు, అక్రమాలను మీడియా లేదా ప్రతిపక్షలు వెలుగులోకి తెచ్చినప్పుడు వెంటనే చర్యలు ఉండేవి. అందుకు బాధ్యులైన మంత్రులు రాజీనామా చేసేవారు. ఆ తర్వాత కొంత కాలానికి విచారణ పేరిట కాలయాపన చేయడం జరిగేది. దివంగత రాజశేఖరరెడ్డి అధికారంలోకి వచ్చాక మొదటిసారిగా ఎదురుదాడి మొదలైంది. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రభుత్వంలో అవినీతిని ఎత్తి చూపిన మీడియాపై ఎదురుదాడి చేయడంతో పాటు కులం అంటగట్టడం మొదలెట్టారు. దురుద్దేశాలు ఆపాదించేవారు. ఈ క్రమంలో మీడియా కన్నును మీడియాకు చెందిన వారితోనే పొడిపించేవారు. దీంతో అసలు విషయం పక్కదారి పట్టేది. రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఈ సంస్కృతి ఇప్పుడు తెలుగునాట నలుదిశలా వ్యాపించింది. తప్పు చేసిన వాళ్లు ఏ మాత్రం బెరుకు లేకుండా ఎదురుదాడికి దిగుతున్నారు. తమను కాపాడుకునేందుకు కులాలను రంగంలోకి తెస్తున్నారు. నైనీ కోల్ బ్లాక్ వ్యవహారాన్ని గత వారం నేను వెలుగులోకి తెచ్చిన తర్వాత ఇటువంటి క్రీడకు మళ్లీ తెరలేపారు. విషయ తీవ్రతను తక్కువ చేసి చూపేందుకు ఇదేదో రెండు మీడియా సంస్థల మధ్య యుద్ధంగా చిత్రీకరించే ప్రయత్నాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేయగా, ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాత్రం ఎదురుదాడికి దిగారు. నాకు దురుద్దేశాలు ఆపాదించే ప్రయత్నం చేశారు. వేరెవరి ప్రయోజనాల కోసమో ఆ కథనం రాశానని ప్రచారం చేస్తున్నారు. మహిళా అధికారుల వ్యక్తిత్వ హననం చేస్తూ ఎన్టీవీలో కథనం ప్రసారం అయ్యేవరకు ఈ టెండర్ల విషయం కూడా నాకు తెలియదు. ఆ తర్వాతే వివరాలు తెలిశాయి. 'పెట్టుబడులు, కట్టుకథలు, విషపు రాతలు' అని భట్టి విక్రమార్క నన్ను నిందించే ప్రయత్నం చేశారు. ఇప్పుడు మళ్లీ చెబుతున్నాను-- నైనీ కోల్ బ్లాక్‌ను పొందేందుకు భట్టి విక్రమార్క, ఎన్టీవీ యజమాని నరేంద్ర చౌదరి ప్రయత్నించడం నిజం కాదా? మీరు సింగరేణి ఉన్నతాధికారులను పిలిపించి చర్చించడం నిజం కాదా? ఈ నేపథ్యంలో నేను రాసిన కథనం వల్ల చెలరేగిన మంటలు చల్లారకపోవడంతో టెలిఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని అధికార పార్టీ మళ్లీ తెరమీదకు తెచ్చింది. ఫలితంగా అసలు విషయం పక్కదారి పట్టింది. రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలు తెరమీదకు వచ్చాయి. ఈ క్రమంలో పరిశోధనాత్మక జర్నలిజం శీల పరీక్షను ఎదుర్కోవలసి వస్తోంది.

**దిద్దుబాటు ఏదీ?**

1985కి పూర్వం ప్రభుత్వంలో జరిగే అవకతవకలు, అంటే కుంభకోణాలు వెలుగులోకి తేవడంలో ఇంగ్లిషు పత్రికలు క్రియాశీలకంగా వ్యవహరించేవి. అప్పట్లో పరిశోధనాత్మక కథనాల ప్రచురణలో దక్కన్ క్రానికల్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ద హిందూ పత్రికలు పోటీ పడేవి. ఈ పత్రికల్లో వచ్చే కథనాలతో ప్రభుత్వ పెద్దలు ఉలిక్కిపడి దిద్దుబాటు చర్యలు తీసుకునే వారు. అక్రమాలకు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకునేవారు. దీంతో సదరు కథనాలను రాసిన జర్నలిస్టులకు మంచి పేరుతోపాటు వృత్తిపరంగా గొప్ప కిక్కు వచ్చేది. ఆ తర్వాతి కాలంలో ఆంగ్ల పత్రికలను వెనక్కు నెట్టి తెలుగు పత్రికలు ఈ పాత్రను పోషించాయి. సంచలన కథనాలు రాసిన జర్నలిస్టులకు యాజమాన్యాలు రివార్డులు ఇచ్చేవి. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవరకు దాదాపుగా ఇదే పరిస్థితి ఉండేది. ఆయన హయాంలో పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. ప్రభుత్వ పనులకు టెండర్లు వేయడం అనే ప్రక్రియకు నిర్వచనం మార్చివేశారు. తాము ఎంపిక చేసిన కంపెనీలకే పనులు దక్కేలా సిండికేట్ విధానాన్ని తీసుకొచ్చారు. ఈ పని చేసినందుకు ప్రభుత్వ పెద్దలు ఆరు శాతం కమీషన్ తీసుకొనేవారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాజశేఖరరెడ్డి ప్రారంభించిన ఈ విధానం ఇప్పుడు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆదర్శంగా మారింది. కాకపోతే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పర్సెంటేజీ అమల్లో ఉంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం చేపట్టే పనులకు మాత్రమే పోటీతత్వంతో కూడిన టెండర్లు దాఖలవుతున్నాయి. రాజశేఖరరెడ్డి అమలు చేసిన విధానాన్ని రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా ఆయా ముఖ్యమంత్రులు ఆదర్శంగా తీసుకొని అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వంలో అవినీతి వ్యవస్థీకృతమైంది. టెండర్ల గూడుపుఠాణీ ప్రభుత్వ పెద్దలకు హక్కుగా మారింది. ఎప్పుడైనా సదరు గూడుపుఠాణీకి సంబంధించిన వార్తలు మీడియాలో వస్తే రాజశేఖరరెడ్డి బాటలో ఎదురుదాడి చేస్తున్నారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో ఇదే జరిగింది.

**భట్టి మాటలు... నిజాలు!**

కాంట్రాక్టర్లను బాధ్యులుగా చేయడానికి ప్రవేశపెట్టిన సైట్ విజిట్ అనే విధానాన్ని టెండర్లలో పాల్గొనే అర్హతగా మార్చివేశారు. ఈ నిబంధనను అడ్డుపెట్టుకునే నైనీ కోల్ బ్లాక్‌ను హస్తగతం చేసుకొనే స్కెచ్ రూపొందించారు. ఈ విషయాన్ని నేను వెలుగులోకి తేవడంతో, ఇందులో ప్రధాన పాత్రధారి అయిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క యథవిధిగా ఎదురుదాడికి దిగారు. తాను రాజశేఖరరెడ్డి అనుచరుడినని, ఆయనపై కోపం తనపై తీర్చుకుంటున్నారని నన్ను దృష్టిలో పెట్టుకొని విమర్శలు చేశారు. ఎప్పుడో పదహారు సంవత్సరాల క్రితం చనిపోయిన రాజశేఖరరెడ్డిపై ఎవరికి మాత్రం ఎందుకు కోపం ఉంటుంది? చిల్లర వార్తలకు భయపడబోనని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. చిల్లర వ్యవహారాలు హద్దు దాటినప్పుడు రాతలతో వాతలు పెట్టాలని జర్నలిజంలో మా గురువులు మాకు నేర్పారు. అందుకనే నైనీ బ్లాక్ వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకొని వచ్చాను. సదరు కథనం రాయడంలో నాకు దురుద్దేశాలు ఉన్నాయని, ఎవరి ప్రయోజనాల కోసమో ఆ వార్త రాశానని కూడా భట్టి నిందించారు. ఎవరు నమ్మినా నమ్మకపోయినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కానీ, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కానీ ఈ వార్తతో సంబంధం లేదు. ఇద్దరు మహిళా ఐఏఎస్ అధికారుల వ్యక్తిత్వ హననానికి ఎన్టీవీ పాల్పడి ఉండకపోతే నైనీ కోల్ బ్లాక్ అంశం నా దృష్టికి వచ్చి ఉండేది కాదేమో! 'మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై కోపంతో మహిళా అధికారుల వ్యక్తిత్వ హననానికి పాల్పడటం ఏమిటి?' అని ఆరా తీసిన నాకు అసలు విషయం తెలిసింది. జరిగింది ఇదే! ఈ విషయమై భట్టి విక్రమార్క ఎటువంటి సవాళ్లయినా విసురుకోవచ్చు. వాటికి జవాబులు నా దగ్గర సిద్ధంగా ఉన్నాయి. నేను రాజకీయ నాయకుడిని కాను. కనుక తిరిగి ఆయనపై ప్రత్యారోపణలు చేయదలచుకోలేదు. ఈ వ్యవహారంలోకి కులాలను తీసుకురావడం కూడా నాకు ఆశ్చర్యం కలిగించలేదు. ఎందుకంటే, తాను రాజశేఖరరెడ్డి శిష్యుడినని భట్టి విక్రమార్క స్వయంగా చెప్పుకొన్నారు కనుక అదే బాటలో నడవకుండా ఎలా ఉంటారు? పంచకట్టు విషయంలోనే కాకుండా అలవాట్ల విషయంలో కూడా ఆయన రాజశేఖరరెడ్డినే ఆదర్శంగా తీసుకున్నట్టు ఉంది. భట్టి విక్రమార్క నన్ను విమర్శించిన రోజు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ, రెండు మీడియా సంస్థల మధ్య గొడవలే దీనికంతటికీ కారణం అంటూ వ్యవహారాన్ని తేలికగా తీసిపడేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఎన్టీవీ యాజమాన్యాన్ని,

నన్ను ఒకే గాటన కట్టే ప్రయత్నం ముఖ్యమంత్రి చేయడం మాత్రం నాకు నచ్చలేదు. ఏది ఏమైనా నేను వెలుగులోకి తెచ్చిన కథనం గల్లీ నుంచి ఢిల్లీ దాకా ప్రకంపనలు సృష్టించింది. కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ అధికారులు అత్యవసరంగా సమావేశమై పరిస్థితిని సమీక్షించడం ఒక జర్నలిస్టుగా నాకు గర్వకారణం.

# నాంపల్లి అగ్నిప్రమాదం.. పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: నాంపల్లి ఫర్నిచర్ దుకాణంలో అగ్ని ప్రమాద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున పరిహారం అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మరో వైపు భవన యజమాని సతీశ్ బచాస్‌ను అబిడ్స్ పోలీసులు అరెస్టు చేశారు. నిన్న మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో ఐదుగురు మృతి చెందిన విషయం తెలిసిందే.

అగ్ని ప్రమాద ఘటన అత్యంత దురదృష్టకరమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఐదుగరు మరణించడం బాధాకరమన్నారు. ఫర్నిచర్ దుకాణం యజమాని నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.

అగ్ని ప్రమాదంపై హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా జీహెచ్ఎంసీ, పోలీస్, రెవెన్యూ, హైడ్రా అధికారులు సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించని భవనాలు ఉంటే ఫిర్యాదు చేయాలని కోరారు

# అరసవల్లికి పోటెత్తిన భక్తజనం.. రద్దీ నియంత్రణకు అధికారుల కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

భక్తుల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. రద్దీని క్రమబద్ధీకరించి భక్తులందరికీ దర్శనం అవకాశం కల్పిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అన్ని క్యూలైన్లలో ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్నందున వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు చిన్నపిల్లలు స్వామివారి దర్శనానికి ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని దోచుకున్నారు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

కొత్తగూడెం (సింగరేణి): మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని దోచుకున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన భాజపా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. "దోచుకున్నది పంచుకోవడంలో ఏర్పడిన విభేదాల కారణంగానే కేసీఆర్ కుటుంబం విచ్ఛిన్నమైంది. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ డూప్ ఫైట్లు నిర్వహించుకుంటున్నాయి. సింగరేణి సంస్థను గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటోంది. డబ్బు కోసం పార్టీలు మారుస్తూ రాజ్యాంగానికి తూట్లు పట్టిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు మున్సిపాలిటీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని" అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో భాజపా అభ్యర్థులు పోటీ చేయాలని ఆ పార్టీ నిర్ణయించిందన్నారు. క్షత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి కాషాయం జెండాను ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# ప్రియుడి కుటుంబంపై పెట్రోల్ పోసి..

మొదటి పేజీ తరువాయి

దీనిపై శనివారం తెనాలిలో పంచాయితీ పెట్టారు. దీంతో కోపం పెంచుకున్న దుర్గ సుద్దపల్లికి చేరుకుని.. మల్లేష్ భార్యతో వాగ్వాదానికి దిగారు. ఆమెపై, కుమారుడిపై, మల్లేష్ తల్లిపై పెట్రోల్ పోసి.. తెనాలిలో ఉన్న మల్లేష్‌కు ఫోన్ చేసి బెదిరిస్తూ నిప్పంటించారు. ఈ క్రమంలో దుర్గ శరీరంపైనా పెట్రోలు పడడంతో ఆమెకూ నిప్పంటుకుంది. మంటలను అదుపుచేసేందుకు వచ్చిన ఆరుగురు స్థానికులకూ గాయాలయ్యాయి. బాధితులందరినీ గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ దుర్గ మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు.

# సైట్ విజిట్ నిబంధన పెట్టిన అన్ని టెండర్లూ రద్దు చేయాలి: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన 40 ఏళ్ల అనుభవాన్ని ఉపయోగించి సీఎం రేవంత్‌ను బొగ్గు కుంభకోణం నుంచి బయటపడేసేందుకు యత్నించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు (ఝుతీఅంష్ట్ర తీఝశీ) విమర్శించారు. ఈ స్కామ్‌ను బయటపెట్టిన తమ పార్టీపై బురద జల్లుతున్నారన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్ మాట్లాడారు.

"2025 మేలో సైట్ సర్టిఫికెట్ నిబంధన వచ్చింది. దీని తొలి లబ్ధిదారు సీఎం బంధువు, శోధా కన్‌స్ట్రక్షన్ యజమాని సృజన్‌రెడ్డి. ఆ తర్వాత అన్ని టెండర్లకు సైట్ విజిట్ నిబంధన పెట్టారు. ప్రతి టెండర్‌కు ప్లస్ టెన్ పద్ధతి ఫాలో అయ్యారు. స్కామ్‌లు జరగలేదని నమ్మించేందుకు భట్టి విక్రమార్క ప్రయత్నిస్తున్నారు. నైనీ కోల్ బ్లాక్ ఒక్కటే కాదు.. పారదర్శకత, నిజాయతీ ఉంటే సైట్ విజిట్ నిబంధన పెట్టిన అన్ని టెండర్లూ రద్దు చేయాలి. 2025 మే నుంచి ఎన్ని టెండర్లు పిలిచారు.. ఎంతమందికి సర్టిఫికెట్ ఇచ్చారో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. తమకు సైట్ విజిట్ సర్టిఫికెట్లు ఇవ్వట్లేదని.. కావాల్సిన వారికే ఇచ్చారని జీసీసీ, మహాలక్ష్మ వంటి అనేక కంపెనీలు ఫిర్యాదు చేశాయి. నా వద్ద ఫొటోలు, వీడియోలు, మెయిల్స్ ఉన్నాయి. విచారణకు ఆదేశిస్తే ఆధారాలు ఇస్తా. సమయం వచ్చినప్పుడు అవన్నీ బయటపెడతా" అని హరీశ్‌రావు అన్నారు.

## అనంతపురం ప్రజల శ్రమకు
# మోదీ అభినందనలు

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లోని కరవు ప్రాంతమైన అనంతపురంలో నీటి ఎద్దడి సమస్యను ఎదుర్కోవడానికి అక్కడి ప్రజలు చేపడుతున్న చర్యలను ప్రధాని మోదీ ప్రశంసించారు. అక్కడ వర్షపాతం సరిగా లేకపోవడం వల్ల స్థానికులు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటారని మోదీ అన్నారు. ఆ సమస్యను పరిష్కరించడానికి అక్కడి ప్రజలు స్వయంగా జలాశయాలను పునరుద్ధరించడానికి ముందుకు వచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో ఇప్పటి వరకు 10కి పైగా జలాశయాలను పునరుద్ధరించారని.. 7 వేలకు పైగా చెట్లను నాటారని పేర్కొన్నారు. ఆదివారం మన్‌కీ బాత్ 130వ కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ.. ఈ విషయాన్ని ప్రస్తావించారు.

**మన ఉత్పత్తుల నాణ్యత అత్యుత్తమంగా ఉండాలి..**

భారతీయ పరిశ్రమలు, స్టార్టప్‌లు తమ వస్తువుల తయారీలో నాణ్యతపై దృష్టి సారించాలని ప్రధాని పేర్కొన్నారు. నాణ్యతను ఒక బెంచ్‌మార్క్‌లా చేసేందుకు సంకల్పించాలని పిలుపునిచ్చారు. భారతీయ ఉత్పత్తులు టాప్ క్వాలిటీకి పర్యాయపదంగా మారాలని సూచించారు. లోపాలు లేని వస్తువులను తయారు చేయాలని పరిశ్రమలను కోరారు. వస్త్రాలు, టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, ప్యాకేజింగ్.. ఇలా మనం తయారు చేసే ఏ వస్తువైనా ఉత్తమంగా ఉండేలా చూడాలన్నారు. యువతకు అన్ని రంగాల్లో ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ప్రపంచ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటోందన్నారు. భారత్‌లో పెద్ద సంఖ్యలో స్టార్టప్‌లతో లక్షలమంది యువతకు ఉద్యోగావకాశాలు వస్తున్నాయన్నారు.

**మన కుటుంబ వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శం**

మన కుటుంబ వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శమని ప్రధాని పేర్కొన్నారు. మన కుటుంబ వ్యవస్థలను విదేశీయులు గౌరవిస్తారన్నారు. ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్‌ను ఆదర్శంగా తీసుకొని యూఏఈ ప్రభుత్వం కూడా చర్యలు తీసుకుంటున్నట్లు ఆ దేశాధ్యక్షుడు పేర్కొన్నట్లు ప్రధాని వెల్లడించారు. 2026 సంవత్సరాన్ని యూఏఈ 'కుటుంబ సంవత్సరం'గా నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ తనకు చెప్పారన్నారు.

# వాయుకాలుష్యం.. కోట్లాదిమందిపై భారం: రాహుల్ గాంధీ

మొదటి పేజీ తరువాయి

కోట్లాది మంది సామాన్య పౌరులు రోజూ ఈ భారాన్ని మోస్తున్నారు. ప్రజల జీవనోపాధి దెబ్బతింటోంది. ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు, రోజువారీ కూలీలపై తీవ్ర ప్రభావం పడుతోంది" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. వాయు కాలుష్యం ఎలా ప్రభావితం చేసిందో ప్రజలు తమ అనుభవాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల గొంతుకను వినిపించడం తన కర్తవ్యమని చెప్పారు.

పద్మ అవార్డులు ప్రకటించిన కేంద్రం

దిల్లీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు ఇటీవల తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే. దేశ రాజధానికి ఊపిరి పోయడానికి తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఇందులో భాగంగా కేంద్రంతో పాటు దిల్లీ ప్రభుత్వానికి స్పష్టమైన గడువు విధించింది. వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సీఏక్యూఎం) సూచించిన సిఫార్సులను ఎలా అమలు చేస్తారో చెబుతూ.. రాబోయే 4 వారాల్లోగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది.

# శుభాంశు శుక్లాకు అశోక చక్ర..!

మొదటి పేజీ తరువాయి

అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. గతేడాది నిర్వహించిన యాక్సియం-4 మిషన్‌లో భాగంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా విజయవంతంగా అంతరిక్ష యాత్ర పూర్తి చేసిన విషయం తెలిసిందే. యాక్సియం-4 మిషన్ లో భాగంగా పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ-విస్నియెస్కీ (పోలండ్), టిబర్ కపు (హంగరీ)లతో కలిసి ఐఎస్ఎస్‌కు వెళ్లిన శుభాంశు.. అంతరిక్షంలో అనేక ప్రయోగాలు చేశారు. ఖగోళంలోని జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టంపై అధ్యయనం చేశారు. ఖగోళంలో మానవ జీర్ణ వ్యవస్థ ఎలా పనిచేస్తుందన్న అంశంపై ఒక వీడియోను చిత్రీకరించారు. అంతరిక్షంలో వ్యోమగాముల మానసిక ఆరోగ్యంపై సైతం అధ్యయనం చేశారు.

# నిజరూపం తేజోమయం..

మొదటి పేజీ తరువాయి

అర్ధరాత్రి 12.30 గంటలకు దేవస్థానంలో ఆరంభమైన మహాక్షరాభిషేక సేవ నయనానందకరంగా సాగింది.

కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్న భక్తులు

మాఘశుద్ధ సప్తమి రోజున అశేష భక్తజనుల కోలాహలం మధ్య సూర్యనారాయణస్వామి దేవస్థానంలో శనివారం అర్ధరాత్రి నుంచే వేడుకలు ప్రారంభమయ్యాయి. భానుడి నిజరూపం దర్శనంతో భక్తులు పులకించిపోయారు. ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, ఇప్పిలి నగేష్‌శర్మ నిర్వహణలో అర్చకులు వేదమంత్రాలు, మంగళవాయ్యిదాల నడుమ క్షరాభిషేకాన్ని కనుల పండువగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు.

# క్యాన్సర్‌పై యుద్ధంలో అలుపెరగని దత్తాత్రేయుడు.. మన పద్మభూషణుడు

క్యాన్సర్ అంటే మరణశాసనం కాదు.. అది జయించదగిన జబ్బు అని ప్రపంచానికి చాటారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ.. ఎందరికో పునర్జన్మనిచ్చారు. మన దేశ మాజీ ప్రధానుల నుంచి అమెరికా అధ్యక్షల వరకు అందరికీ ఆత్మీయ వైద్యుడిగా పేరుగాంచారు. ఆయనే డాక్టర్ నోరి దత్తాత్రేయుడు. ఆయన సేవల్ని గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రకటించింది.

కృష్ణా జిల్లా మంటాడలో ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబంలో దత్తాత్రేయుడు జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం మచిలీపట్నంలో సాగింది. కర్నూలు మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్, హైదరాబాద్ ఉస్మానియాలో ఎండీ చేశారు. ఆ సమయంలోనే క్యాన్సర్‌ను అంతం చేయాలనే గట్టి సంకల్పాన్ని గుండెల్లో నింపుకొన్నారు. కేవలం 8 డాలర్లతో అమెరికా గడ్డపై అడుగుపెట్టారు. ఈనాడు ప్రపంచం గర్వించే



స్థాయికి చేరుకున్నారు.

వైద్య ప్రపంచంలో డాక్టర్ నోరి పేరు వినగానే గుర్తొచ్చేది బ్రాకీ థెరపీ. అప్పట్లో క్యాన్సర్ చికిత్స అంటే శరీరమంతా రేడియేషన్ ఇచ్చే వారు. కానీ, డాక్టర్ నోరీ క్యాన్సర్ ఉన్న కణతి దగ్గరే రేడియో ధర్మిక పదార్థాలను ఉంచి చికిత్స చేసే వినూత్న పద్ధతిని ప్రపంచానికి పరిచయం చేశారు. ముఖ్యంగా గర్భాశయ క్యాన్సర్, ప్రొస్టేట్ క్యాన్సర్ చికిత్సలో ఆయన తీసుకొచ్చిన మార్పులు లక్షలాది మంది ప్రాణాలను కాపాడాయి. కంప్యూటర్ ఎయిడెడ్ బ్రాకీ థెరపీ విధానానికి ఆయన్నే ఆద్యుడిగా పిలుస్తారు. ఎన్ని దేశాలు తిరిగినా, ఎన్ని గౌరవాలు పొందినా తన సొంతగడ్డపై ప్రేమను మరిచిపోలేదు. హైదరాబాద్‌లోని ఇండో - అమెరికన్ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి స్థాపనలో ఆయన కృషి వెలకట్టలేనిది.

అమరావతిలో ప్రపంచస్థాయి క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి నోరి దత్తాత్రేయుడు అంకురార్పణ చేశారు. మారుమూల గ్రామాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తూ పేదవారికి అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉంచడమే తన లక్ష్యమని ఆయన నిరూపించారు. ప్రస్తుత కాలంలో క్యాన్సర్ చికిత్సలో వస్తున్న మార్పులపై డాక్టర్ నోరి మరింత చురుగ్గా పనిచేస్తున్నారు. ఏఐ సాయంతో క్యాన్సర్‌ను మొదటి దశలోనే గుర్తించే సాంకేతికతను భారత్‌కు తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇటీవల ఏపీ ప్రభుత్వానికి వైద్య ఆరోగ్య రంగంలో ప్రత్యేక సలహాదారుగా వ్యవహరిస్తూ.. ప్రతి జిల్లాలో క్యాన్సర్ కేర్ సెంటర్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

# మధిర పట్టణం ఒక భావోద్వేగం, ఒక బాధ్యత

**●మాజీ ఖమ్మం జిల్లా జడ్పీటీసీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్**

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...

మధిర పట్టణం ఇది కేవలం ఓ మున్సిపాలిటీ కాదు.
మన పిల్లల కలలు మొదలయ్యే నేల.
మన తల్లిదండ్రులు నమ్మకంగా జీవించిన ఊరు.
రేపటి తరం భవిష్యత్తు రూపుదిద్దుకునే వేదిక.
ఈరోజు మనం తీసుకునే నిర్ణయం
రాజకీయానికి మాత్రమే కాదౌ
మన పిల్లల రేపటికి సంబంధించినది.
మధిర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని
హృదయాన్ని తాకేలా మాట్లాడారు.
లింగాల కమల్ రాజు గారు మధిర గురించి ఇలా అన్నారౌ
"మధిర నా కోసం ఒక రాజకీయ వేదిక కాదౌ
ఇది నా బాధ్యత.
ఇక్కడి ప్రజల జీవితం మెరుగుపడాలి అంటే
మాటల అభివృద్ధి కాదు,
చేసి చూపిన అభివృద్ధి కావాలి."
"రోడ్లు తవ్వి వదిలేయడం అభివృద్ధి కాదు.
డ్రైనేజీ పేరుతో ప్రజల ఓపికను పరీక్షించడం పాలన కాదు.
రెండేళ్లుగా హామీలు తప్ప
కళ్లకు కనిపించే మార్పు ఏది?"
"మధిర ప్రజలు అమాయకులు కాదు.
ఎవరు చేశారో ఎవరు చేయలేదో
ప్రజలే తేల్చే రోజు దగ్గర్లోనే ఉంది."
గత 10 ఏళ్ల అభివృద్ధి -- మాటల్లో కాదు, పనుల్లో
గత పదేళ్లలో బిఆర్ఎస్ పాలనలో మధిరకు జరిగిన అభివృద్ధి
కళ్లకు కనిపించినది,
ప్రజలకు నేరుగా ఉపయోగపడినది.
రూ.35 కోట్లతో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి
పేద ప్రజలకు ప్రాణదానం చేసే ఉద్దేశంతో నిర్మాణం.
రూ.6 కోట్లతో ట్యాంక్ బండ్ అభివృద్ధి



పట్టణానికి శోభ, ప్రజలకు విశ్రాంతి.
రూ.4 కోట్లతో సమీకృత మార్కెట్
రైతులకు, చిరు వ్యాపారులకు గౌరవం -- ఆదాయం.
సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ
రాత్రివేళల్లో భద్రత, ఆధునిక మధిర.
రాజ్యాంగ రూపకల్పన చేసిన డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం
సమానత్వానికి ప్రతీక.
చెక్ డ్యామ్‌లు, సీసీ రోడ్లు, మౌలిక వసతులు
రేపటి తరానికి నీరు, సౌకర్యాలు
ఇవన్నీ ఎవరి హయాంలో?
బిఆర్ఎస్ పాలనలోనే.
100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి -- రాజకీయ ద్వేషానికి బలైన పేదల ఆరోగ్యం
రూ.35 కోట్లతో నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి
ఒక భవనం కాదు
పేదల ప్రాణాల కోసం తీసుకొచ్చిన వరం.
కానీ---
"ఇది ప్రారంభిస్తే కేసీఆర్‌కు పేరు వస్తుంది"
అన్న రాజకీయ అహంకారంతో
ఆ ఆసుపత్రిని పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రానివ్వలేదు.
పేదలకు వైద్యం దూరం
గర్భిణీలకు భద్రత దూరం
వృద్ధులకు ప్రాణభిక్ష దూరం
ఇది అభివృద్ధి కాదౌ ఇది అమానుష నిర్ణయం.
ఇప్పటి పరిస్థితి -- ప్రజలే ప్రశ్నిస్తున్నారు
నాలుగు సార్లు ఎమ్మెల్యేగా,
డిప్యూటీ స్పీకర్‌గా,
ప్రభుత్వ విప్‌గా,
సి ఎల్ పి లీడర్‌గా,
ఇప్పుడు డిప్యూటీ సీఎంగా ఉన్నా
మధిరకు ఏమిచ్చారు?
ఒక మట్టి తట్టైనా వేశారా?
డిప్యూటీ సీఎం అయిన తర్వాత
అభివృద్ధి కోసం కాదు
కమిషన్ల కోసం, లంచాల కోసం
అండర్ డ్రైనేజీ పేరుతో
మంచి రోడ్లను ధ్వంసం చేశారు.
రూ.24 కోట్ల పనులు -- ప్రజలకు ప్రయోజనం లేదు
రివర్స్ టెండర్లు -- రివర్స్ పాలన
ఈ రోజు మధిరలో:
రోడ్లు -- గుంతలు
డ్రైనేజీ -- గందరగోళం
ప్రజల జీవితం -- అస్తవ్యస్తం
ఇది అభివృద్ధి కాదు ఇది విధ్వంసం.
ఈ ఓటు ఎందుకు ముఖ్యము?
ఈ రోజు మనం ఓటు వేస్తున్నది
ఒక్క కౌన్సిలర్ కోసం కాదు
ఒక్క చైర్మన్ కోసం కాదు
మన పిల్లల విద్య కోసం
యువత ఉపాధి కోసం
తల్లిదండ్రుల సురక్షత జీవితం కోసం
మధిర శాశ్వత అభివృద్ధి కోసం
రేపటి తరం
"మా పెద్దలు సరైన నిర్ణయం తీసుకున్నారు"
అని గర్వంగా చెప్పాలంటే
ఈరోజు మనం ఆలోచనతో ఓటు వేయాలి.
చివరి మాట -- ఓటర్లకు విజ్ఞప్తి
భయం కాదు -- ధైర్యం
గందరగోళం కాదు -- స్పష్టత
హామీలు కాదు -- అనుభవం
మధిర అభివృద్ధి మళ్లీ సరైన దారిలో రావాలంటే
బిఆర్ఎస్‌తోనే సాధ్యం
ఇది రాజకీయ నినాదం కాదు
ఇది మధిర ప్రజల పిల్లల భవిష్యత్తు కోసం తీసుకునే
బాధ్యతాయుత , హృదయపూర్వకంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కోతుల సమస్య తీర్చేది ఎప్పుడు.?





మెదక్ జిల్లా, ప్రతినిధి ,జనవరి 25 (జన సముద్రం న్యూస్) :-

నూతనంగా జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్నగణపురంలో ఉన్న కోతుల సమస్యల తీరుస్తానని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. సర్పంచ్ ఇప్పటివరకు కోతుల సమస్య తీర్చడం లేదని చిన్న ఘనపూర్ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇండ్లలో సైతం కోతుల బెడద,స్కూలు విద్యార్థి, విద్యార్థులు కోతులకు భయపడుతున్నారని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం గురువారం ఉదయం మెదక్ నుంచి వచ్చిన టీచర్ స్కూల్లోకి వెళ్లామంటే కోతులను చూసి బస్టాండ్ వద్ద కొద్దిసేపు నిలిచింది. కోతుల బెడద వల్ల విద్యార్థులు భయపడుతున్నారని,గ్రామ ప్రజల ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో సైతం వీధిల గుండా కోతుల బెడద ఎక్కువ ఉందని స్థానిక ప్రజల ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా గ్రామ సర్పంచ్ స్పందించి కోతుల సమస్య తీర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

జన సముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, జనవరి 25, మెదక్ జిల్లా:

చిన్న శంకరంపేట మండలం మడుర గ్రామానికి చెందిన గురుగుల కిష్టమ్మ గత కొంత కాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ దివ్య లింగగౌడ్ రూ.5000 బాధిత కుటుంబనికి అందించారు.ఈ



కార్యక్రమంలో సురేష్ గౌడ్, చంద్రమౌళి, నర్సింలు, కడిగల శంకర్, బాలయ్య శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా మద్యపాన నిషేధ - ఎక్సైజ్ అధికారి ఆర్. మహిపాల్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ నోటీస్

**- పిఐఓ , అప్పిలేట్ అధికారి హియరింగ్ కు హాజరు కావాలి**

జన సముద్రం న్యూస్ : జనవరి 25 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

పెద్దపల్లి జిల్లాకు చెందిన స.హ చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ 27-12-2022 , 03-02-2023 అను తేదీలలో పలు అంశాలు కోరుతూ మద్యపాన నిషేధ ఆబ్కారి స్టేషన్ పెద్దపల్లి , జిల్లా మద్యపాన నిషేధ ఆబ్కారి కార్యాలయం పెద్దపల్లి లో ఆర్టిఐ తొలి దరఖాస్తు , మొదటి అప్పీలు చేశారు. బొబ్బిలి సత్యనారాయణ కోరిన అంశాలపై తొలి ఆర్టిఐ దరఖాస్తుకు సమాచారం ఇవ్వకుండా కారణాలు చూపిస్తూ లేఖను పంపించారు. మళ్ళీ తాను అప్పిలేట్ అధికారి అయిన జిల్లా మద్యపాన నిషేధ ఆబ్కారి కార్యాలయంలో మొదటి అప్పీలు దరఖాస్తును చేశారు. మళ్ళీ కారణాలు చూపిస్తూ లేఖని పంపించారు. కానీ సమాచారం ఇవ్వలేదు. రెండు లేఖలు అసంతృప్తి పై బొబ్బిలి సత్యనారాయణ ద్వితీయ అప్పీలు తెలంగాణ సమాచార కమిషన్ కు దరఖాస్తు చేశారు. స్పందించిన తెలంగాణ సమాచార కమిషన్ కేస్ నెం.3107/ఎస్ఐసి-


NOTICE

డిబి/2023, తేదీ 06 జనవరి 2026 అను నోటీసును సర్కిల్ ఇన్స్పెక్టర్ పౌర సమాచార అధికారి మద్యపాన నిషేధ ఆబ్కారి కార్యాలయం పెద్దపల్లి కి , ఫస్ట్ అప్పిలేట్ అథరిటీ జిల్లా మద్యపాన నిషేధ - ఎక్సైజ్ అధికారి కి జారీ చేసింది. ఈ లేఖలో పౌర సమాచార అధికారి , అప్పిలేట్ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి హియరింగ్ హాజర అవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా మద్యపాన నిషేధ - ఎక్సైజ్ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి ఆర్టిఐ దరఖాస్తుల అంటేనే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అసలు సమాచారం ఇవ్వడం లేదు వివిధ కారణాలు చూపుతూ సమాచారం ఇవ్వకుండా చూస్తున్నారని తెలంగాణ సమాచార కమిషన్ ఆర్టిఐ చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు

## మధిర నుండి నందిగామ రోడ్డు వరకు విస్తరణ పనులకు నిధులు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్....

మధిర నుండి నందిగామ రోడ్డు విస్తరణ కొరకు నిధులు మంజూరు చేసిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి మధిర ప్రజల తరఫున ధన్యవాదాలురాయపట్నం బ్రిడ్జిని కేబుల్ బ్రిడ్జిగా మారుస్తూ దేశినేని పాలెం నుండి రాయపట్నం మీదుగా మధిర మార్కెట్ యార్డు వరకు సెంట్రల్ లైటింగ్కూడా ఏర్పాటు చేసి అభివృద్ధి పదంలోకి నడిపించాలని ప్రజలు కోరుకుంటున్నారు. మధిర పట్టణంలోకి ప్రవేశించాలంటే ఆహ్లాదకరంగా ఉండాలి అందుకుగాను చేయవలసిన పనులుదేశినేని పాలెం నుండి మధిర వరకు సెంట్రల్ లైటింగ్ తో డబల్ రోడ్డుతాళ్లూరు రోడ్డు నుండి(లెదర్ పార్క్) మడుపల్లి శివాలయం మీదుగా మధిర అంబేద్కర్ సెంటర్ వరకు సెంట్రల్ లైటింగ్నిదానపురం అడ్డరోడ్డు నుండి



దెందుకూరు మీదుగా మధిర అంబేద్కర్ సెంటర్ వరకు రోడ్డు విస్తరణ మరియు సెంట్రల్ లైటింగ్ నిదానపురం అడ్డరోడ్డు(గ్రీన్ ఫీల్డ్ హై వే) నుండి నిదానపురం, అంబారుపేట మీదుగా మధిర ట్యాంక్ బాండ్ వరకు రోడ్డు విస్తరణ సెంట్రల్ లైటింగ్మాటూరు పేట అడ్డరోడ్డు నుండి ఆత్కూరు మీదుగా వైఎస్ఆర్ విగ్రహం వరకు రోడ్డు విస్తరణ సెంట్రల్ లైటింగ్జాలిముడి మల్లారం క్రాస్ రోడ్డు నుండి సిరిపురం కృష్ణాపురం మీదుగా ఆత్కూరు సెంటర్ వరకు రోడ్డు విస్తరణ సెంట్రల్ లైటింగ్రాయపట్నం కేబుల్ బ్రిడ్జి నుండి జాలముడి ప్రాజెక్టు వరకు కరకట్ట పర్యాటక పార్కు గా సుందరీకరించాల్సిన అవసరం ఉంది లెదర్ పార్క్ ఏర్పాటు చేయడంరేమిడిచర్ల ప్రభుత్వ భూముల లో నూతన పరిశ్రమలకు కేటాయించడంమధిర మరింత అభివృద్ధి చెందాలని, కొత్త పరిశ్రమలతో యువతకు ఉపాధి కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## - ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం - పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య

**- నా భారత దేశం - నా ఓటు అనే థీమ్ తో ఓటర్ దినోత్సవం**

**- ప్రతి ఓటరు తన ఓటింగ్ హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి**

జన సముద్రం న్యూస్ : జనవరి 25 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు ఉన్న బలమైన ఆయుధమని, దీనిని ఎన్నికల సందర్భంగా పారదర్శకంగా వినియోగించు కొని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య అన్నారు.ఆదివారం పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటూ నిజాయితీగా నాయకులను ఎన్నుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.
పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య మాట్లాడుతూ,









ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా 2011 సంవత్సరం నుంచి జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, మన దేశంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుగుతాయని , ఎన్నికల సమయంలో ఎలక్షన్ కమిషన్ పరిధిలో ఉద్యోగులు విధులు నిర్వహిస్తారని, ఎవరు భయపడకుండా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. 2026వ సంవత్సరం నా భారత దేశం - నా ఓటు అనే థీమ్ తో ఓటరు దినోత్సవం జరుగుతుందని, మనమంతా ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని, మన సమస్యలను పరిష్కరించే నాయకులను ఎన్నుకోవాలని తెలిపారు. మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. భారత దేశ భవిష్యత్తు ఖచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుందని, ఎన్నికల సమయంలో సక్రమంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని ఆర్డిఓ పిలుపునిచ్చారు.అనంతరం పెద్దపల్లి ఆర్డిఓ జిల్లాలో నూతనంగా ఓటు హక్కు పొందిన యువత ను ఓటరుగా నమోదు చేసుకున్నందుకు వారిని అభినందించి ఓటర్ కార్డులు అందజేశారు. సీనియర్ ఓటర్లను ఆర్డిఓ సన్మానించారు ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ ప్రకాష్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మడుపల్లి గ్రామలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు భట్టీ విక్రమార్క గారికి చిత్రపటానికి పాలాభిషేకం.

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...

మడుపల్లి గ్రామ ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామ ప్రజలు.మడుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారి ఆధ్వర్యంలో రాయపట్నం రోడ్డు నుండి తాళ్లురు క్రాస్ రోడ్డు వరకు 16.5 కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క మల్లు గారికిమడుపల్లి మరియు పరిసర గ్రామ ప్రజలు






పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.
ఇట్లు

# రాబోయే కే.ఎం.సి ఎన్నికల్లో ప్రజలకు సేవ చేసే లక్ష్యంతో రాజకీయాల్లోకి

**జనసముద్రం న్యూస్ జనవరి:25**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సుజాతనగర్ గ్రామ నివాసి అయిన మేమురాబోయే కేఎంసి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సుజాతనగర్ రాజకీయ చదరంగంలోకి నాయి బ్రాహ్మణ (మంగలి) కులానికి చెందిన మేము మాకు అవకాశం వస్తే అవకాశం ఇస్తే రాబోయే కార్పొరేషన్ పరిధిలో ఎన్నికల్లో నిలబడి ప్రజలకు సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ కొన్ని కులాలు కేవలం ఓటర్లుగానే కాకుండా నాయకులుగా రాజకీయాల్లోకి ప్రవేశించినప్పుడే పరిపూర్ణ ప్రజాస్వామ్యం సాధ్యమవుతుంది నిజాయితీ అంకితభావంతో పనిచేస్తే దేశ అభివృద్ధిలో కీలక పాత్రధారులు అవుతారు అలాగే రాజకీయాల్లో అవినీతి వంశపార్య పర్యంగా వస్తున్న ఈ క్రమంలో సరైన మార్గదర్శకత్వం లేకపోవడం వల్ల నాయి బ్రాహ్మణ కుటుంబాల ను వెనక్కి నెట్టే అంశాలు పాత రాజకీయ విధానాల కంటే కొత్త మార్పులను తీసుకురావడానికి మేము సైతం అంటూ ముందుండి నడిపించాలని ఆలోచనతో సమస్యలకు వినూత్న పరిష్కారాలు చూపడానికి రాజకీయాల్లో కి వచ్చి నూతన ఆలోచనలు శక్తి నిస్వార్థ సేవలు సాంకేతిక పరిజ్ఞానం వంటివి రాజకీయ వ్యవస్థలో సానుకూల మార్పులకు కీలక పాత్ర పోషిస్తూ విద్య, ఉపాధి సామాజిక అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతామని తాము అన్నారు మమ్మల్ని ప్రజలు ఆదరించి గెలిపిస్తే యువతకు మార్గదర్శకులుగా నిలబడతామని ప్రజల అవసరాలకు అనుగుణంగా వచ్చే ప్రతి సమస్యను పై వారికి తెలియజేసి ప్రజల అవసరాలు తీరుస్తామని విద్య వైద్యం ఆరోగ్యం



పై ప్రత్యేక శ్రద్ధ చూపి మెరుగైన విధానాన్ని ఏర్పరుస్తామని యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని డివిజన్ పరిధిలో తాగునీరు రోడ్లు డ్రైనేజీలు అలాగే వర్ష కాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రత్యేకంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ముందుగా తెలుసుకొని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తానని డివిజన్ పరిధిలో ప్రజల సమస్యల కోసం మా వద్దకు వచ్చినప్పుడు సదవిధాల పనులు జరిగే విధంగా ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఈ ప్రాంతానికి ఎన్నో రకాలుగా మాకు చేతనైన సహాయాన్ని చిన్న సహాయం నుండి మా వల్ల చేతనైన సహాయం వరకు ఇప్పటివరకు ప్రజలకు మా కుటుంబం ద్వారా విలేఖరి వృత్తి ద్వారా ఎన్నో విధాలుగా వార్తలు రాసి ప్రజలకు రావలసినవి కావలసినవి పేపర్ల పత్రికల ద్వారా ప్రజా ప్రతినిధులకు అధికారులకు అనధికారులకు తెలియజేసినాము ఎన్నో సమస్యత్మకమైన వార్తలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రజలకు చేరువుగా ఎన్నో చేసాము ఈ ప్రయత్నాల్లో భాగంగా గుడి గురించి బడి గురించి రోడ్ల గురించి స్మశాన వాటికల గురించి బస్సు సెంటర్ ల గురించి మహిళలకు ముఖ్యంగా అవసరమయ్యే మరుగుదొడ్ల గురించి విద్య వైద్యం ఆరోగ్యం గురించి ఎన్నో రాతల ద్వారా కొంతవరకు ప్రజలకు అందుబాటులోకి తీసుకురాగలమని నమ్మకంగా చెప్పగలుగుతున్నాము అలాగే బ్లడ్ డోనర్ గా (రక్తదానం) మా కుటుంబం ద్వారా సేవకులుగా పని చేసాము మా కుటుంబం పాఠశాల చైర్మన్ గా అదే పాఠశాలకు ఎటువంటి ఆదాయం చూసుకోకుండా స్కూల్ హెడ్మాస్టర్ భవనం నిర్మాణాన్ని కట్టించి విద్యార్థులకు మంచి భవనాన్ని అందించాము అలాగే మా శ్రమను దాచుకోకుండా జిల్లా పరిషత్ పాఠశాలలో స్వీపర్ గా తక్కువ జీతానికి పని చేస్తూ సేవ చేసుకుంటున్నాం మా వంతుగా ఇప్పటివరకు మాకు తోచిన సహాయం చిన్నచితక రీతిలో ప్రజలకు మాట సాయం రాత సాయం తోచిన సాయం చేసుకుంటూ ప్రజలతో మా జీవన విధానాన్ని మా జీవన విధానాన్ని గడిపాము రాబోయే ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు నిస్వార్థంగా ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు తో మాలాంటి వారికి ఒక్క అవకాశం ఇస్తే తప్పకుండా వారి నమ్మకాన్ని ఓమ్మకానీయకుండా పట్టుదలతో ప్రజలకు కావలసిన రావలసిన ప్రభుత్వ పథకాల ద్వారా అవసరాలను తీరుస్తామని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేసుకుంటున్నామని ఉబ్బనపల్లి ప్రసాద్ వారి కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా అన్నారు

# కలెక్టర్ సారు ఒకసారి చిన్న ఘనపూర్ ఐఎంఎల్ డిపో పై కన్నెయ్యండి సారు....

**- తెలిసి తెలియనట్టు వ్యవహరిస్తున్న డిపో డిఎం....**

**మెదక్ జిల్లా ప్రతినిధి, ఎర్ర పురుషోత్తం జనవరి 25 (జనసముద్రం న్యూస్ ):-**

మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న గణపూర్ గ్రామ శివారులో ఉన్న ఐఎంఎల్ డిపో ముందు నిరుద్యోగ యువకులు అమాలి పని కోసం ధర్నా చేసిన రోజులు ఎన్నో ఉన్నాయి. అమలి పని కోసం నిరుద్యో యువకులు కార్యాలయాల చుట్టూ తిరిగారు. కానీ ఇప్పుడు అమాలీలతో డిఎం కుమ్మక్కై వారసత్వం ఎలా నడిపిస్తున్నారని చిన్నగనాపూర్ యువనాయకులు ఆరోపిస్తున్నా రు. గతంలో ధర్నా చేసినప్పుడు డిఎం మాట్లాడు తూ... ఇప్పుడు అమలీ పోస్టులు ఖాళీ లేవు, ఎప్పుడైనా అవకాశం వస్తే చూస్తామని చెప్పి ప్రస్తు తం ఉన్న వారు పని చేసుకోవాలని అప్పట్లో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఇప్పుడు మాత్రం ఎందుకు మౌనంగా ఉంటున్నారు అనేది అర్థం కాలేక పోతుంది. వారసత్వం అసలే లేదని, చెప్పిన డిఎం ఇప్పుడు వారసత్వం ఎలా నడిపిస్తున్నారు. అసలు అమాలి పని గురించి డిఎం తెలుసా, ఐఎంఎల్ డిపోలో హమాలీల పెత్తనమా అనేది ఆసక్తికరంగా




మారు తుంది. ఇప్పటికైనా ఐఎంఎల్ డిపో మేనేజర్ వెంటనే స్పందించి వారసత్వం తీసేయాలని చిన్న ఘనపూర్ యువ నాయకులు డిమాండ్ చేస్తున్నా రు. లేనిపక్షంలో డిపో ముందు ధర్నా చేస్తామని యువ నాయకులు ఆరోపిస్తున్నారు. నూతనంగా గెలిచిన స్థానిక సర్పంచ్ డిపో మేనేజర్ తో మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలని చిన్న ఘనపూర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

- డిపో డిఎం మౌనం ఎందుకు...

గతంలో ఐఎంఎల్ డిపో ముందు ముందు ధర్నా చేసిన యువజన సంఘాల నాయకులకు వారసత్వం ఉండదని చెప్పిన డిఎం ఇప్పుడు వారసత్వం ఎలా నడిపిస్తున్నారని నిరుద్యోగ యువకులు, చిన్న గణపురం యూనియన్ యువజన సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు

- ఒక వైన్స్ కు 500 చొప్పున డిమాండ్.....

ఐ ఎం ఎల్ డిపో నుంచి వైన్స్ లకు వెళ్తున్న ఒక వైన్స్ చొప్పున 500 రూపాయలు డిపో మేనేజర్, డిపోలో పనిచేస్తున్న ఎక్సైజ్ అధికారులు వసూలు చేస్తున్నట్టు స్థానిక సమాచారం. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే చిన్న ఘనపూర్ గ్రామ శివారులో ఉన్న ఐఎంఎల్ డిపో పై ఒక్కసారి కన్నెయ్యలని చిన్న ఘనపూర్ గ్రామ ప్రజలుకోరుతున్నారు ..

- ఐఎంఎల్ డిపో డిఎం వివరణ...

చిన్న ఘనపూర్ ఐఎంఎల్ డిపో డి ఎం నాగేశ్వరరావును " జన సముద్రం "చరవాణి ద్వారా వివరణ కోరెందుకుప్రయత్నించగా ఆయన అందుబాటులో లేకపోయారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్ర ఆయుధం..







**●మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**

**మెదక్ జిల్లా ప్రతినిధి ఎర్ర, పురుషోత్తం జనవరి25 ( జన సముద్రం న్యూస్ ):-**

ప్రజాస్వామ్య ములో ఓటు హక్కు వజ్రాయుధమని , 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారము మెదక్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయం నుండి బాలుర జూనియర్ పాఠశాల మరియు కళాశాల మైదానం వరకు 16 వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలి నిర్వహించారు. కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు పాల్గొన్నారు జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులు, ఓటర్ల అందరిచే ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు

అనంతరం 16 వ జాతీయ ఓటరు దినోత్సవము సందర్భంగా కళాశాల మైదానం గ్రౌండ్లో. నందు ఏర్పాటు చేసిన సమావేశములో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అందరు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలని, ప్రతి ఒక్కరు ఓటు హక్కుపై అవగాహనా కలిపించికోవాలని సూచించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

18 సంవత్సరాలు పూర్తి అయిన ఎనిమిది మందికి ఓటు హక్కు కలిపిస్తూ బ్యాడ్జీలు పంపిణి చేశారు. ప్రజాస్వామ్యములో 85 సంవత్సరాల నుండి ఓటు హక్కు వినియోగించుకున్న03 మంది సీనియర్ సిటిజన్స్ కు ఈ సందర్భంగాశాలువా లతో సన్మానం చేశారు. ఓటరు అవగాహనా కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొని అత్యుత్తమ ప్రతిమ కనబరిచిన వారికి సర్టిఫికేట్ లు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, వ్యవసాయ అధికారి దేవకుమార్ , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ,ఇంటర్మీడియట్ అధికారి మాధవి , ,తాసిల్దార్ లక్ష్మణ్ బాబు , ఎన్నికల తాసిల్దార్ గఫార్, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట తప్పడం మా వంశమ్ లో లేదు ఇచ్చిన మాట ప్రకారం పనులు చేస్తాము అంటున్న ఇల్లూరు నూతన నూతన సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మ..

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..**



ఇల్లూరు గ్రామ సర్పంచ్ జవ్వాజి ఆనందరావు అక్క చేకూరి ఆదిలక్ష్మ. ఇల్లూరు గ్రామంని ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేస్తాను.ఇచ్చిన మాట ప్రకారం గ్రామంనిలో ని సమస్య లను ఆదేశాలతో ఇల్లూరు గ్రామం అంత రోడ్లకు ఇరువైపులా కంప చెత్త తొలగించి పరిశుభ్రతలో ఇల్లూరు గ్రామాన్ని ముందుకు తీసుకెళుతున్న గ్రామ సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మ

## మధిర మండలం మాటూరులో ప్రేమికుడు ఇంటి ఎదుట ప్రియురాలు తన కుటుంబ సభ్యులతో ధర్నా..

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...**



మూడు సంవత్సరాలుగా ప్రేమించి పెళ్ళికి నిరాకరించడంతో తన కుటుంబ సభ్యులతో ప్రేమికుడు ఇంటి ఎదుట పెళ్లి చేసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రియురాలు ధర్నా.

## రాణిగంజ్ డిపో లో ఈరోజు డ్రైవర్స్ డే సందర్భంగా డ్రైవర్స్ డే





**25 జనవరి**

**జన సముద్రం న్యూస్ సికింద్రాబాద్**

రాణిగంజ్ డిపో లో ఈరోజు డ్రైవర్స్ డే సందర్భంగా డ్రైవర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ ఏ.సీ.పి శ్రీనివాస్ గారుడిపో మేనేజర్ ఏ. శ్రీధర్ గారుఅసిస్టెంట్ మేనేజర్ మహమ్మద్ అలీ గారుఎమ్. ఎఫ్ గోవింద్ గారుఎలక్ట్రిక్ డిపో మేనేజర్ రమేష్ గారు పి.జి.డి.ఐ కాలేశ్వర్ గారు వెల్ఫేర్ మెంబర్ గోపాల్ గారు ఎస్.డి.ఐసోమయ్య గారు సి.ఆర్.సి ఎస్ ధర్మేందర్ గారు రషీద్ గారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిపో మేనేజర్ శ్రీధర్ గారు మాట్లాడుతూ డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని డ్రింక్ అండ్ డ్రైవింగ్ చేయరాదని సేఫ్టీ ప్రకాశం తీసుకోవాలని కచ్చితంగా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించాలని 08:00 గంటలు కచ్చితంగా నిద్ర పోవాలని సరైన ఆహారం తీసుకోవాలని చెప్పడం జరిగింది డ్రైవర్స్ డే డ్రైవర్ లందరికీ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లకు శాలువాతో సన్మానించి నగదు పురస్కారం అందించడం జరిగినది డ్రైవర్ సుద్దాల డ్రైవర్ సురేష్ సిహెచ్ వెంకటేశ్వర్లు డ్రైవర్ రమేష్ ప్రత్యేక అభినందనలు తెలియజేయడం

## శాసనసభ్యులు డాక్టర్ వెంకట్రావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రామావర్ఘుల.

**జనసముద్రం న్యూస్ జనవరి 25 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్. భద్రాచలం**

భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి గురించి కృషి చేస్తూ, వైద్యునిగా బడుగు బలహీన వర్గాలకు సేవలు అందిస్తూ ప్రజల మనిషిగా గుర్తింపు తెచ్చుకున్న భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్ రావు గారికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావర్ఘుల. రవికుమార్ డాక్టర్ గారికిజన్మదిన శుభాకాంక్షలు తెలిపారు రథసప్తమి సందర్భంగా సూర్య భగవానుని ఆశీస్సులు,శ్రీసీతారామచంద్రస్వామి




వారి శుభాశీస్సులతో ప్రజా సేవలో పాల్గొంటూ ముందు ముందు ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని రామవర్ఘుల భగవంతుని ప్రార్థించారు

# మేడారం.. కిక్కిరిసిన భక్తజనం

తాడ్వాయి: వనదేవతల మహా జాతర సందడి రోజురోజుకూ పెరుగుతోంది. ములుగు జిల్లాలో సమ్మక్క, సారలమ్మ జాతర ఈ నెల 28 నుంచి ప్రారంభం కానుండడంతో ముందుగానే భక్తులు మేడారం బాట పడుతున్నారు. ఆదివారం వేలల్లో భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగున ఉన్న ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ నుంచి ప్రత్యేక వాహనాలు, బస్సుల్లో కుటుంబ సమేతంగా వచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు.

జనసముద్రం
సోమవారం జనవరి 26, 2026

## ఉపాధి హామీ చట్టంపై కేంద్రం కక్ష పేదల పొట్ట కొట్టడమే బిజెపి లక్ష్యం

**●యువజన కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య కుమార్**



**ఎల్కతుర్తి జనవరి 25 (జనసముద్రం)**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం గాంధీ పేరుతో వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని చెరిపేయాలని ప్రయత్నం చేస్తుందని ఎర్రోళ్ల చైతన్య మండల కేంద్రంలో మాట్లాడుతూ, వి బి జి రామ్ జి, చట్టంతో కూలీలకు కష్టాలు తప్పవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నిరుపేదల సంక్షమం కోసం యూపీఏ ప్రభుత్వం 2005 లో రూపొందించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పై కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కక్ష ఘటిస్తుందని చైతన్య ఆగ్రహం వ్యక్తం చేశారు. గత యూపీఏ సర్కార్ గ్రామీణ నిరుపేదల సంక్షమం కోసం పగడ్బందీగా ఉపాధి హామీ చట్టం అమలు చేసిందని పేర్కొన్నారు. గాంధీ పేరును చెరిపేయాలని కుట్రతో బిజెపి ప్రభుత్వం ఇప్పుడు దానిని రద్దు చేసిందని విమర్శించారు. ఎం జి నరిగా పథకం గ్రామీణ జీవనోపాధి భద్రతకు మూల స్తంభం గా ఉందని అభివర్ణించారు. ఈ పథకంలో ఏటా దేశవ్యాప్తంగా 5 కోట్ల కుటుంబాల ఉపాధి పొందుతాయని గుర్తు చేశారు. దీనివల్ల గ్రామాల్లో వలసలను తగ్గించడంతోపాటు పేదలు బలహీన వర్గాల జీవన ప్రయాణాలు పెంచే వెసులుబాటు కలిగిందని తెలిపారు. గతంలో ఈ పథకం కింద నిధులను కేంద్రమే భరించిందని, కానీ కొత్త చట్టం ద్వారా 40 శాతం బడ్జెట్ కోతపెట్టే రాష్ట్రాల మీద భారం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయితీల హక్కులను తీసేశారని ఆరోపించారు. వి ,బి జి, రామ్ జి చట్టం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఈ చట్టం వల్ల కేంద్రం నోటిపై చేసే బడ్జెట్ కేటాయిస్తేనే ప్రజలకు పని లభిస్తుందని తెలిపారు. గతంలో ఏ గ్రామంలోనైనా పని కోరే వీలు ఉండేదని ప్రస్తుతం చట్టం వల్ల కేంద్రం ఎంపిక చేసిన పంచాయతీలలో మాత్రమే పనిచేయవలసి ఉంటుందని అన్నారు. గతంలో ఏడాది పొడవున పని కల్పించే వారికి ఇప్పుడు వ్యవసాయ సీజన్లో 60 రోజుల పనులపై నిషేధం విధించారని తెలిపారు. దీనివల్ల కూలీలకు పనులు తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో పనులు గ్రామసభలో నిర్ణయించగా ప్రస్తుతం ఢిల్లీ నిర్ణయం పై ఆధారపడి ఉంటాయని వివరించారు పాత చట్టంలో గ్రామసభలు పంచాయతీలు ఉపాధి పనుల కోసం ఖర్చులను నిర్ణయిస్తే ఇకపై పనులను నిధులను కేంద్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుందని చెప్పారు. గతంలో పనులు గ్రామ ఆస్తులుగా ఉండగా లేదు కాంట్రాక్టర్ ఆధారిత ప్రాజెక్టులుగా మారబోతున్నాయని వారు దీయబట్టారు దీనివల్ల కనీస వేతనాల కన్నా తక్కువ చెల్లించే కూలీలను దోపిడీకి గురి చేసే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. కొత్త చట్టముతో మహిళల ఉపాధి అవకాశాలు తగ్గడం దళిత ఆదివాసి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని వెల్లడించారు. కొత్త చట్టం వల్ల పంచాయతీలు కేవలం నిర్ణయాలు అమలుపరిచే సంస్థలుగా మారి స్థానిక పనులపై నిర్ణయాధికారులను కోల్పోతాయన్నారు. విబి, జి రామ్ జి, చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని చైతన్య డిమాండ్ చేశారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కృషితో తహసిల్దార్ భవనానికి 3.25 కోట్లు మంజూరు

**●హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు మండల ప్రజలు**



**ఎల్కతుర్తి జనవరి 25 (జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో నూతన తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 3.25 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ నిధుల మంజూరుకు తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక కృషి,చొరవ ఫలితంగా సాధ్యమైందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి కార్యాలయం మరియు రెవెన్యూ శాఖ అధికారులతో సమన్వయం చేసి నిధులు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించారు. భూ సేవల కమిషనర్ జిల్లా కలెక్టర్ హన్మకొండ నివేదికల ఆధారంగా ఈ ప్రాజెక్టుకు పరిపాలన అనుమతి మంజూరు చేయబడినట్లు ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవాలు అందించాలని లక్ష్యంతో ఈ నూతన భవన నిర్మాణం చేపట్టనున్నారు. ఇది పూర్తయితే ఎల్కతుర్తి మండల ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి రానున్నాయి ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత దగ్గరగా చేరాలనే ఉద్దేశంతో ఈ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాము. ఎల్కతుర్తి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## రేషనలైజేషన్ పేరిట పాఠశాలల మూసివేత సరికాదు

**--టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 25 మహబూబాబాద్ జిల్లా**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 25 పేరిట వేసవి సెలవులలో ఉపాధ్యాయుల రేషనలైజేషన్ చేపడుతానని చెప్పడం సరియైన విధానం కాదని ఇది పాఠశాలల మూసివేతకు దారి తీసి పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తుంది అన్నారు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ మండల శాఖ కోపరేటివ్ సొసైటీ సమావేశము సొసైటీ అధ్యక్షులు వై.యాకయ్య గారి అధ్యక్షతన స్థానిక టి పి టి ఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 26 వేల పాఠశాలల్లో 1,10,000 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని ప్రస్తుతము 2025- 26 యుడైస్ ప్రకారము విద్యార్థి ఉపాధ్యాయుల రేషియో 1:17 ఉందని లెక్కలు చూపెడుతున్నారని గతంలో 2015లో రేషనలైజేషన్ పేరిట 15 వేల పోస్టులను షిఫ్ట్ చేశారని 5వేల పోస్టులను డిఈఓ పూల్లో ఉంచి ఇప్పటికీ ఆ పోస్టులను బయటకు చూపించడం లేదని జీవో ఎంఎస్ నెంబర్ 25 ప్రకారం గా 1:19 ఒక ఉపాధ్యాయుడు 20:60 ఇద్దరూ 61 :90 ముగ్గురు ఆపై ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక టీచర్ ను కేటాయించాలని 220 మంది హై స్కూల్ విద్యార్థులు ఉన్నచోట పీఈటి హెచ్ఎం తో కలిపి 9 మంది ఉపాధ్యాయులకు అవకాశం కల్పిస్తుందని ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు ప్రతి రోజు 18 సబ్జెక్టులు బోధించాలని ఇది శాస్త్రీయత అనిపించుకోదని పిల్లల సంఖ్య తక్కువ ఉన్నారనే నెపంతో హై స్కూల్లో కూడా రేషనలైజేషన్ జరపడం సరికాదని తరగతిలో 20 మంది పిల్లలు ఉన్న ప్రతి సబ్జెక్ట్ ఉపాధ్యాయులు అన్ని పాఠ్యాంశాలు బోధించాలని ఉపాధ్యాయుల రేషనలైజేషన్ పాఠశాలల మూసివేతకేనని ఇది పేద విద్యార్థులకు విద్య దూరం చేయటానికే నని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయ కోణంలో ఆలోచించి తక్షణమే జీవో ఎంఎస్ నెంబర్ 25 ను రద్దుచేసి రేషనలైజేషన్ ప్రక్రియ నిలిపి వేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ చుంచు. శ్రీశైలం జిల్లా కార్యదర్శి రాచకొండ. ఉపేందర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బి. రాజు సీనియర్ నాయకులు బి. అంజయ్య మహబూబాబాద్ చిన్న గూడూరు సిరోల్ మండల బాధ్యులు ఘనపురం. బిక్షపతి సారెడ్డి. లింగారెడ్డి కె. వెంకటేశ్వర్లు సజ్జనం. విద్యాసాగర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి గోనె. కార్తీక్ సొసైటీ కోశాధికారి హనుమాన్ల. గోవర్ధన్ గొర్రె. శ్రీనివాస్ కోడెం. శ్రీనివాస్ చిందం. శ్రీనివాస్ దబ్బ. నరేష్ విఎండి.రఫిక్ తదితరులు పాల్గొన్నారు

## ఎల్కతుర్తి లో మృతుని కుటుంబానికి పరామర్శ

**కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి పొన్నం అనూప్**





**ఎల్కతుర్తి జనవరి 25 (జనసముద్రం)**
ఎల్కతుర్తి మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ వారి తండ్రి అంబాల రాజమౌళి ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి పొన్నం అనూప్ ఆదివారం వారి నివాసానికి వెళ్లి మృతుని పటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కష్టా సమయంలో వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ, టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ త్రిశక్తి మహా గాయత్రి మందిరానికి రోడ్డు పనులు ప్రారంభించిన

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**భువనగిరి జనవరి 25 జన సముద్రం న్యూస్ :**
ఎంతో శక్తి కలిగిన శ్రీ త్రిశక్తి మహా గాయత్రీ మందిరం వరకు, డాల్ఫిన్ హోటల్ ముందు నుండి రోడ్డు వేసే పనులు ప్రారంభించడం ఆనందంగా ఉందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు శ్రీ సంతాన నాగేంద్ర స్వామి సహిత త్రిశక్తి మహా గాయత్రీ మందిరానికి వరంగల్ హైదరాబాద్ హైవే నుండి రోడ్డు పనులకు అనిల్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంతో మహిమాన్వితమైన శ్రీ త్రిశక్తి మహా గాయత్రి మందిరం, అదే విధంగా ధ్యాన ప్రస్థానం, వరకు రహదారి నిర్మాణానికి, మున్సిపల్ కమిషనర్ సూచనలు తీసుకుని కాంట్రాక్టర్ కుఆదేశాలు జారీ చేయడం జరిగిందని, అన్నారు ఈ సందర్భంగా, శ్రీ దివ్యజ్ఞాన గురూజీ చే ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా దివ్యజ్ఞాన గురూజీ మాట్లాడుతూ భువనగిరి శాసనసభ్యులు తీసుకున్న ప్రధాన రహదారి నుండి దేవాలయాల వరకు రహదారి నిర్మాణాలకు ఆదేశాలు ఇవ్వడం అభినందనీయమని దీనితో భక్తులకు ఇబ్బంది పడకుండా ఈ రెండు దివ్య మందిరాల వరకు సులువుగా వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. అందుకు శాసనసభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. కొద్ది రోజుల్లోనే పనులు పూర్తి అవుతాయి అనడంలో అతిశయోక్తి లేదని దివ్యజ్ఞాన గురూజీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీ గాయత్రీ చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు చందుపట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భువనగిరి శాసనసభ్యులను అడిగిందే తడవుగా శ్రీ త్రిశక్తి, మహా గాయత్రి మందిరానికి, ధ్యాన ప్రస్థానానికి రహదారి నిర్మాణం కొరకు వెంటనే ఆదేశాలు జారీ చేసి నిర్మాణ పనులు చేపట్టడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ కే రాధాకృష్ణమూర్తి, గౌరవ సభ్యులు భాస్కరరావు, శ్రీమతి జయంతి, దివ్యజ్ఞాన గురూజీ శ్రీమతి శారద, ఆకవరం రమేష్, పాదరాజు శ్యామ్, పాలెం కిషన్ రావు, సిహెచ్ రాజేశ్వరరావు, సిహెచ్ విశ్వేశ్వరరావు, తంగళ్ళపల్లి రవికుమార్ జిల్లా గ్రంథలయ చైర్మన్ అవైస్ చిస్తీ, కూర వెంకటేష్ పిట్టల బాలారాజు కూకడుగు సోమయ్య, పోతంశెట్టి మంజుల వెంకటేష్, కమిషనర్ రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## డిండి వాసికి తెలంగాణ బిజినెస్ టైకూన్ అవార్డు



**జనసముద్రం న్యూస్ జనవరి 25 : డిండి :-**
హైదరాబాద్లో కంపెనీ స్థాపించిన కొద్ది రోజుల్లోనే తెలుగు రాష్ట్రాలలో వేగంగా విస్తరిస్తూ,ప్రస్తుతం 50 అవుట్లెట్స్తో విజయవంతంగా కొనసాగుతున్న తెలంగాణ చాయ్ ఫ్రాంచైజ్ విభాగానికి చైర్మన్ గా విధులు నిర్వహిస్తున్న తను తెలంగాణ బిజినెస్ టైకూన్ అవార్డ్స్ 2026 అవార్డును స్వీకరించినట్లు నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలకేంద్రంలోని పద్మశాలి కుటుంబానికి చెందిన పున్న దినేష్ ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ ఈ గౌరవప్రదమైన అవార్డును శనివారం హైదరాబాద్ నాగోల్లో నిర్వహించిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటి భూమిక చావ్లా,సంస్థ ప్రతినిధి చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు.సాంప్రదాయ తెలంగాణ చాయ్ రుచిని ఆధునిక వ్యాపార మోడల్తో మేళవిస్తూ,తెలుగు రాష్ట్రాలలో తక్కువ పెట్టుబడితో స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న బ్రాండ్గా తెలంగాణ చాయ్ ప్రత్యేక గుర్తింపు పొందిందని చాటి చెప్పారు. యువతకు వ్యాపార అవకాశాలు అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ అవార్డు అందుకోవడం తనపై ప్రజలు చూపిస్తున్న నమ్మకానికి నిదర్శనమని,రాబోయే రోజుల్లో తెలుగు రాష్ట్రాలలో మరిన్ని అవుట్లెట్స్ను ప్రారంభిస్తూ నాణ్యత,సేవల్లో మరిన్ని మెరుగైన ప్రమాణాలు పాటిస్తామని దినేష్ వెల్లడించారు.

## - గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి...

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**





**మెదక్ జిల్లా ,ప్రతినిధి, జనవరి 25( జన సముద్రం న్యూస్):-**
గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు .జిల్లా కేంద్రంలోని పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ఆదివారం జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి లతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని, స్టేజి,మైకూ,పార్కింగ్,సంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ,త్రాగు నీరు, విద్యుత్,శకటాల ప్రదర్శన,వందన సమర్పణ,ఉపన్యాసం ,చివరగా ముగింపు వరకు వీక్షకులకు, ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు ఉన్నారు.

# జాతీయ సహజ మిషన్

- నేచురల్ ఫామింగ్ విధానాన్ని మహిళలకు శిక్షణ...
- రసాయన రహిత, పర్యావరణ అనుకూల విధానంలో వ్యసాయం చేసేందుకు మహిళ రైతులు అవగాహన...
- సాగులో ఎరువుల వాడకంను ఉపయోగించకూడదు....
- కృత్రిమ వ్యవసాయం పండించే విధానం..
- మిత్ర ఫౌండేషన్ ద్వారా ఐదు రోజుపాటు శిక్షణాలు పూర్తిచేసిన మహిళలకు సర్టిఫికెట్ అంద

**జేత... డి ఏ ఓ**

**జన సముద్రం న్యూస్/**

యాదాద్రి జిల్లా కేంద్రంలోని జిల్లాలోని ప్రతి మండల గ్రామాల్లో రైతులకు కృత్తిమంగా తయారు చేసే విధానాన్ని రసాయనాలు లేకుండా కృత్తిమంగా తయారు చేసే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ సంబంధించిన కేంద్రం కృత్రిమంగా పండించే పంటలను ప్రభుత్వం ప్రోత్సహించే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని వ్యవసాయ సంబంధించిన జిల్లా అధికారులు హార్టికల్చర్ ఆఫీసర్ ప్రశాంతి మహిళలకు స్వయం కృషితో ఎదిగేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాల ద్వారా అభివృద్ధి చెందుటలో మహిళలకు ప్రభుత్వం కీలకంగా రసాయనాలు లేకుండా తయారు చేసే విధానాన్ని



మహిళలు చైతన్యవంతులు చేసేందుకు ప్రభుత్వము అనేక కార్యక్రమాల ద్వారా స్వయం ఉపాధి మహిళలను చైతన్యవంతులు చేయాలని వారి సొంతంగా వారు కాళ్ళ మీద నిలబడే బతికేందుకు కేంద్ర ప్రభుత్వం రసాయనాలు లేకుండా కృత్తిమంగా తయారు చేసే విధానాన్ని శిక్షణల ద్వారా చైతన్యవంతులను చేసేందుకు వ్యవసాయాన్ని పండించడంలో కృత్తిమంగా తయారుచేసే ఆవు పేడ మరి భూ సాంద్రత పంట పొలాల్లో కృత్రిమంగా భూసారం భూసాంద్రత టెస్ట్ డాబులలో ఎలా చేయాలని పరిశోధన నిపుణులు. కృత్తిమంగా అందించే తయారుచేసి ఎరువులన ఆవు పేడ ఆవు మూత్రం విధానాన్ని మహిళలకు సేంద్రియ ఎరువులు కృత్తిమంగా తయారు చేసే విధానన్ని ఇలా వివరంగా తెలిపారు. కృత్తి మంగ తయారు చేసే విధానాన్ని ప్రజలు పల్లెలలో ప్రతి రైతు పంటలు కృత్తిమంగా పండించే విధానాన్ని సిపిఆర్ఓ లు ప్రతి విలేజ్లో రైతుల దగ్గరికి వెళ్లి అందించే విధానాన్ని వివరంగా తెలియజేయాలి. ప్రతి రైతు వేదిక కేంద్రాల్లో వారంలో రెండు మూడు రోజులు రైతుకు సంబంధించిన పండించే విధానాన్ని రైతులతో కలిసి టెలికాండం ద్వారా వీక్షంచాలని అన్నారు. మహిళలు ఐదు రోజులపాటు శిక్షణలో క్లుప్తంగా నేర్చుకున్నారు. ఫౌండేషన్ ప్రెసిడెంట్



ఇందిరా రెడ్డి మాట్లాడుతూ మహిళలు వ్యవసాయాన్ని పంట పొలాల్లో పండ్లు పువ్వులు సేంద్రియ తేనెటీగల తయారు చేసే విధానాన్ని వివరించారు. వ్యవసాయం వరి పంటల సాగులో ఎరువుల వాడకంను వినియోగించకూడదని వ్యవసాయ జిల్లా ఆఫీసర్ డి ఏ ఓ , హార్టికల్చర్ ఆఫీసర్ ప్రశాంతి మాధవరెడ్డి , ఇందిరా రెడ్డి, తెలిపారు. మిత్ర ఫౌండేషన్ అధ్య క్షడు రామచంద్రయ్య అన్నారు. బుధవారం భువనగిరి లోని ఓ హెూటల్ లో సీఆర్పీ, కృషి సఖీలకు ఏర్పాటు చేసిన ఐదు రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా వారు మాట్లాడారు. రసాయన రహిత, పర్యావరణ అనుకూల విధానంలో వ్యసాయం చేసేందుకు రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. వ్యవసాయ పంటలలో రైతులే వరి విత్తనాలను తయారు చేసుకునే విధంగా అప్గ్రేడ్ కావాలన్నారు. అలాగే ఆవు పేడ వంటి వాటితో అధిక దిగుబడులు వచ్చే విధంగా రూపకల్పన చేసుకోవాలన్నారు. అలాగే కూరగాయల సాగులో కూడా మెలుకువ పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలన్నారు. రైతులు సహజ పద్ధతుల ద్వారా పండించిన పంటలను ఎక్స్పర్ట్ చేయడం కూడా జరుగుతుందన్నారు. శిక్షణ నిర్వాహకులు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం-2005:-ఏ సెక్షన్ దేనికోసం ?

**జనవరి 25 జనసముద్రం రంగారెడ్డి జిల్లా న్యూస్**

(తెలుసుకోవాల్సిన ముత్యమైన విషయాలు )
సమాచార హక్కు చట్టంలో 31 సెక్షన్లు ఉన్నప్పటికీ సామాన్యులకు నిత్యం ఉపయోగపడేవి కేవలం 5 నుండి 6 మాత్రమే. అవేంటో తెలుసుకుందాం :- స.హ.చట్టం రక్షణ సమితి వ్యవస్థాపక ఒ రాష్ట్ర అధ్యక్షులు డా,, కొ్ర. కిషన్ నాయక్



1) సెక్షన్ 6(1)-సమాచారం కోరడం (అప్లికేషన్ ):-మీకు ఏదైనా సమాచారం కావాలన్నా, పైల్స్ చూడాలన్నా లేదా డాక్యుమెంట్ కాపీలు కావాలన్నా ఈ సెక్షన్ కిందే దరఖాస్తు చేయాలి.
ఎవరికి? సంబంధిత శాఖలోని పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ (పిఐఒ)కి.

2)సెక్షన్ 7(1)- గడువు మరియు ప్రాణరక్షణ :సాధారణంగా సమాచారం 30 రోజుల్లోపు ఇవ్వాలి. కానీ, ఒక వ్యక్తి యొక్క 'జీవితం మరియు స్వేచ్ఛ '(లైఫ్ అండ్ లీబెర్టీ )కు సంబంధించిన సమాచారం అయితే కేవలం 48 గంటల్లోనే ఇవ్వాలని ఈ సెక్షన్ చెబుతుంది.

3)సెక్షన్ 6(3)-అప్లికేషన్ బదిలీ :-మీరు పొరపాటున ఒక శాఖకు పంపవాల్సిన అప్లికేషన్ను మరో శాఖకు పంపితే, ఆ అధికారి దాన్ని తిరస్కరించకూడదు. ఈ సెక్షన్ ప్రకారం 5 రోజుల్లోపు సరైన శాఖకు బదిలీ చేయాలి.

4)సెక్షన్ 19(1)-మొదటి అప్పీల్ (ఫస్ట్ అప్పీల్):-30 రోజులు దాటినా సమాచారం రాకపోయినా, లేదా ఇచ్చిన సమాచారం తప్పుగా ఉన్న... అదే ఆఫీసులోని పై అధికారికి (ఆపిల్లెట్ అథరిటీ)ఈ సెక్షన్ కింద అప్పీల్ చేయవచ్చు.

5)సెక్షన్ 19(3)-రెండో అప్పీల్ (సెకండ్ అప్పీల్):-మొదటి అప్పీల్ చేసినా ఫలితం లేకపోతే, నేరుగా రాష్ట్ర సమాచార కమిషనర్ కు (స్టేట్ ఇన్ఫర్మేషన్ కమీషనర్)ఈ సెక్షన్ కింద పిర్యాదు చేయవచ్చు.

6)సెక్షన్ 18-పిర్యాదు చేయడం :- అధికారి అప్లికేషన్ తీసుకోవడానికి నిరకారించినా, సమాచారం ఇవ్వడానికి అధిక ఫిజు అడిగినా నేరుగా కమిషన్ కు ఫిర్యాదు చేసే హక్కును ఈ సెక్షన్ ఇస్తుంది.

7) సెక్షన్ 20-జరిమానా :- సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించే అధికారులకు రోజుకు 250 రూపాయల నుండి గారిష్టంగా 25,000 రూపాయల వరకు జారినమా విధించే అధికారం ఈ సెక్షన్ ద్వారా కమిషన్ కు ఉంటుంది.

ముఖ్యమైన విషయం :- తెల్ల కాగితం మీద రాసినా లేదా ఆన్ లైన్ లో అప్లై చేసినా =× చెల్లుతుంది.

అప్లికేషన్ చివర్లో "సమాచారం హక్కు చట్టం-2005,సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోరుతున్నాను" అని రాయడం మర్చిపోకండి.

సాక్ష్యల కోసం మీరు దరఖాస్తు పంపిన పోస్టల్ రసీదును భద్రపారుచుకోండి. సలహాలు సూచనలు కొరకు ఫోన్ నెం 9885122005 కు సంప్రదించగలరు.

## హైదరాబాదులో భక్త రామదాసు గారి జన్మదిన వేడుకలు.

**జనసముద్రం న్యూస్ జనవరి 25 బ్యూరో చీఫ్**

భద్రాచలం రామాలయం నిర్మాణంకోసం జీవితం శ్రీ రామ సేవకు అంకితం చేసిన శ్రీ భక్త రామదాసు గారి 393వ జన్మదిన వేడుకలు దివ్య క్షత్రం భద్రాచలంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇది ఇలా ఉండగా భక్త రామదాసు గారి11 వ తరం వారసులు క్రమ భక్త హనుమాన్ చాలీసా ఉపాసకులు శ్రీ కంచర్ల వెంకటరమణ భక్త రామదాసు గారి జన్మదిన ఉత్సవాలను హైదరాబాద్ లో నిర్వహిస్తున్నారు. ముందుగా ట్యాంక్ బండ్లపై ఉన్న రామదాసు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు సమర్పించారు.



అనంతరం ఆ ప్రదేశంలో గోష్టి, గానాలు, భజనలు రామదాసు కీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలోభాగంగా 23 వ తేదీన ట్యాంక్ బండ్ వద్ద భక్త రామదాసు విగ్రహం వద్ద మొదలుపెట్టి కొండాపూర్ శ్రీ రామాలయంలో , రెడ్ హిల్స్ హనుమాన్ టెంపుల్ లో, శ్రీ భక్త రామదాసు జన్మదిన వార్షికోత్సవాల గోష్టి గానాలతో కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో సంగీతకారులు డాక్టర్ రమాప్రభ గారు, చిలుకూరి బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు శ్రీ రంగరాజన్ దైవజ్ఞ శర్మ గారు, మార్గాని శ్రీనివాసరావు, బాలా చారి,(జనరల్ సెక్రెటరీ) విద్యా భారతి ,ప్రతిమ, ఇతర ప్రముఖులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.23 వతేది ప్రారంభమైన ఈ కార్యక్రమం 25వ తేదీ రథసప్తమి తో ముగిసింది. కార్యక్రమ నిర్వాహకులు రేవతి గారు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కంచెర్ల వెంకట రమణ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మొక్కలు నాటే వనజీవిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి.

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న వినతి
- మొక్కలు నాటి, వాటిని సంరక్షస్తూ పర్యావరణ పరిరక్షణలో విశేష కృషి చేస్తున్న వనజీవులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని హరిత మిత్ర అవార్డు గ్రహీత, ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న కోరారు.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 25**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు వేం. నరేందర్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్లకు దైద వెంకన్న మెమోరాండం సమర్పించారు.

**ఈ సందర్భంగా దైద వెంకన్న మాట్లాడుతూ --**

ఆక్సిజన్ లేకుండా మనిషి బ్రతకడం అసాధ్యమని కరోనా కాలంలో మన దేశమే కాదు ప్రపంచం మొత్తం తలకిందులైంది ఎంతోమంది నిండు ప్రాణాలు కోల్పోయి తమ కుటుంబాలు రోడ్డు



మీద పడ్డాయి అత్యవసర పరిస్థితుల్లో కూడా స్వార్థం కాకుండా నిస్వార్థంగా పర్యావరణాన్ని కాపాడాలనే సంకల్పంతో, ఎవరి సహకారం లేకుండా అనేక సంవత్సరాలుగా లక్షలాది మొక్కలు నాటి సంరక్షస్తూ వాటిని ఘన వనాలుగా మార్చినట్లు తెలిపారు బడులు, గుడులు, ప్రభుత్వ కార్యాలయాలు, ఖాళీ ప్రదేశాలన్నింటిలో మొక్కలు నాటి, వర్షాలు సమయానికి కురవాలని, పంటలు పండాలని, ప్రజలందరికీ స్వచ్ఛమైన ఆక్సిజన్ అందాలని ఆకాంక్షతో నిరంతరం శ్రమిస్తున్నానన్నారు. గత ప్రభుత్వ మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తన సేవలను గుర్తించి సహకారం అందించాలని కోరారు రాష్ట్ర వ్యాప్తంగా ప్రకృతి వనాలు ఏర్పాటుచేసేందుకు లక్షలాది మొక్కలను అందించి, మొక్కలు నాటే ప్రకృతి ప్రేమికులను ప్రోత్సహించి గుర్తించాలన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన జీవనం అందించడమే తన లక్ష్యమని దైద వెంకన్న పేర్కొన్నారు.

## కల్వకుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఇంచార్జ్ జైపాల్ యాదవ్ నేతృత్వంలో





**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ జనవరి 25**

కల్వకుర్తి నియోజకవర్గం లోని కల్వకుర్తి మున్సిపాలిటీ సంబంధించిన రాంనగర్ తండా భగత్ సింగ్ తండా జెపి నగర్ తండా తండాలకు సంబంధించిన పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే కల్వకుర్తి ఇంచార్జ్ జైపాల్ యాదవ్ గారు ఆధ్వర్యంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్లు ఎడ్మ సత్యం శ్రీశైలం మాజీ మార్కెట్ చైర్మన్లు సింగం విజయ్ గౌడ్ వట్టపు బాలయ్య మరియు పట్టణ అధ్యక్షులు భవన్ల మధు కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్ రావు గాలరా సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు దేవేందర్ నాయక్ రాజు నాయక్ నాయకత్వంలో 150 మంది కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారు చేరడం జరిగిందికార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ షాహిద్ కౌన్సిలర్లు నూనె శ్రీను బీమ్లా గోపాల్ రాజు బుష్పాకుల రామకృష్ణ సుభాష్ పాల్గొన్నారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవాలి.....





**- మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు...**

**మెదక్ జిల్లా ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం జనవరి 25( జనసముద్రం న్యూస్):-**

నేడు నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని, ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్లో పరేడ్ రిహార్సల్స్ నిర్వహించారు. ఈ రిహార్సల్స్ను జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పరిశీలించారు. పరేడ్లో పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో పాల్గొన్నారు. కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు, భద్రతా ఏర్పాట్లపై ఆయన మార్గదర్శకాలు అందించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా, సురక్షతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, రంగా నాయక్, సీఐ జార్జ్, ఆర్ఐ శైలేందర్, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### జగిత్యాల జిల్లా కు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త కొండా లక్ష్మణ్ గారు ఈ రోజు భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**జన సముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (జనవరి 25)**

ప్రధాని నరేంద్ర మోదీ గారి సంక్షమ విధానాలు, హిందుత్వంపై ఆయన తీసుకుంటున్న నిబద్ధత, అలాగే భారతీయ జనతా పార్టీ చేపడుతున్న






అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై వారు పార్టీలో చేరారు.రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచంద్రరావు గారు తేదీ ఖరారు చేసిన వెంటనే జగిత్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించబడుతుంది. ఆ సభలో శ్రీమతి కొండా లక్ష్మణ్ గారు కూడా అధికారికంగా పార్టీలో చేరనున్నారు అని కొండా లక్ష్మణ్ గారు నాకు తెలుపడం జరిగింది.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
సోమవారం,జనవరి 26,2026

# ఘనంగా ఒంటిమిట్టలో జాతీయ ఓటర్ల దినోత్సవం
## -అవగాహన ర్యాలీ మానవహారం ఓటర్ల ప్రతిజ్ఞతో చైతన్య స్ఫూర్తి







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 25:**
ఒంటిమిట్ట మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం ప్రజల్లో ఓటు హక్కు పట్ల చైతన్యం కలిగించే ఉద్దేశంతో విస్తృత కార్యక్రమాలు నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం నుండి కోదండరామాలయం వరకు అవగాహన ర్యాలీ చేపట్టి ప్రజలకు ఓటు విలువను వివరించారు. ఈ ర్యాలీలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొని నినాదాలు చేశారు.
ర్యాలీ అనంతరం మానవహారం ఏర్పాటు చేసి "ఓటు హక్కు ప్రజాస్వామ్య శక్తి" అనే సందేశాన్ని ప్రజలకు చాటి చెప్పారు. అనంతరం ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించి అందరూ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని సంకల్పించారు.
ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, ఓటు అనేది ప్రతి పౌరుడికి లభించిన అమూల్యమైన రాజ్యాంగ హక్కు అని, ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరును నమోదు చేసుకుని ఎన్నికల సమయంలోతప్పకుండాఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు.
డిప్యూటీ తాహసిల్దార్. అంజన గౌరీ, . శ్రీ సాయి భారతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుబ్బరామయ్య, ఆర్.ఐ. భాస్కర్ రెడ్డి, ఒంటిమిట్ట వీఆర్ఓ అంజి తదితరులు కూడా ఓటు హక్కు ప్రాధాన్యతపై వివరించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు ఓటు విలువను తెలియజేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రథసప్తమి సందర్భంగా ఒంటిమిట్టలో ఘనంగా గ్రామోత్సవం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 25:**
రథసప్తమిపర్వదినాన్ని పురస్కరించుకుని ఒంటిమిట్టలోని ప్రఖ్యాత ఏకశిలా నగరం శ్రీ కోదండరామస్వామి వారి ఆలయంలో ఆదివారం గ్రామోత్సవం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదండరామస్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు.
మేళతాళాలు, మంగళ వాయిద్యాల మధుర నాదాల నడుమ స్వామివారి ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. ఊరేగింపులో పాల్గొన్న భక్తులు కాయ కర్పూరం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తుల జయజయధ్వానాలతో మార్మోగాయి.
టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గ్రామోత్సవం అత్యంత ఘనంగా జరిగాయి. స్వామివారి గ్రామోత్సవాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల



నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ కమిటీ, టీటీడీ అధికారులు సముచిత ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.
ఈ ఉత్సవం సందర్భంగా ఆలయం భక్తి వాతావరణంతో నిండిపోయి, ఒంటిమిట్ట క్షేత్రం పునీతమైంది.

# గూడెం వెలుగు ఏ. పి. ఎమ్. బి. సూర్యరావు ఆకస్మిక మరణం
## వెలుగు సిబ్బంది ఆవేదన వ్యక్తం.



**జనసముద్రం న్యూస్ ,జనవరి తేది 25**
అల్లూరి జిల్లా గూడెం మండలం లో వెలుగు ఏ. పి. ఎమ్. గా ఉద్యోగబాధ్యత నిర్వహిస్తున్న బి. సూర్య రావు నిన్న టి వరకూ ప్రాణంతో ఉండి ఊహించని విధముగా. పాడేరు లో మరణించినట్లు అందిన సమాచారం,ఒక వారం ముందు మెడికల్ గా హాస్పిటల్ కి వెళ్లినట్లు తిరిగి క్షేమంగావచ్చారు అని వెలుగు సిబ్బంది ద్వారా కూడ సమాచారం తెలుసు కోవటం జరిగింది.
కుటుంబం ఉంది ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నట్టు
కుటుంబం దయనియంమైన పరిస్థితి పెద్ద దిక్కుకోల్పోయిన భార్య పిల్లలు ప్రభుత్వం కుటుంబమును ఆదరించాలి, ఆదు కోవాలని వెలుగు సిబ్బంది విన్నపం తెలియ జేస్తున్నారు. ఇలా జరుగుతుంది అని ఆలోచన రాలేదు. ఇలా జరిగినందుకు చాలా చింతిస్తున్నట్లు భాదను కన్నీటి ఆవేదన వ్యక్తం చేసిన తోటి వెలుగు సిబ్బంది.
మరణం గూర్చి పూర్తి వివరాలు తెలియ వలిసి ఉంది.

# ప్రమాణ స్వీకారానికి బయలుదేరిన తెలుగు తమ్ముళ్లు

**కుందుర్పి, జనవరి , 25 జనసముద్రం న్యూస్ :.**
అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండల పరిధిలోని జంబుగుంపుల పంచాయతీ లోని కెంచంపల్లి గ్రామానికి చెందిన మాజీ మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు ,జి. రవి స్థానిక కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు చొరవతో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కమిటీలో చోటు కల్పించడం జరిగినదని పేర్కొన్నారు. తద్వారా 25న పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం జరుగుతున్నదని తెలిపారు అందులో భాగంగా కలిగులిమి, కొలిమిపాల్యం, కెంచంపల్లి, జంబుగుంపల,కుందుర్పి, బసాపురం, శీగలపల్లి, మలైనూరు, గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు అనంతపురానికి తరలి వెళ్తున్నారు.



# 16 వ జాతీయ ఎన్నికల దినోత్సవం కార్యక్రమం




**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల**
**రిపోర్టర్ ఈ.మనోహర్, జనవరి 25,**
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలో శ్రీయుత ఎన్నికల రిటర్నిశీగ్ అధికారి, పోలవరం నియోజకవర్గం మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, జంగారెడ్డిగూడెం వారు AERO మరియు తహశీల్దార్, కొయ్యలగూడెం మండలం వారి కార్యాలయములో 16 వ జాతీయ ఎన్నికల దినోత్సవం ను నిర్వహించడం జరిగినది.
ఈ కార్యక్రమంలో భాగముగా కార్యాలయములో నిర్వహించిన సమావేశములో ఓటు యొక్క ప్రాధాన్యతను కాబోయే ఓటర్ల సమక్షములో వివరించడం జరిగినది. అలాగే, సీనియర్ సిటిజన్స్ ఓటర్లను సన్మానించడం జరిగినది. ముగ్గుల పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేయడమైనది. ఓటు హక్కు ప్రాధాన్యతలను తెలియజేసే నినాదములతో విద్యార్థులతో కలసి కార్యాలయమునుండి ర్యాలీగా బయలుదేరి కొయ్యలగూడెం సెంటర్ లో మానవహారమును నిర్వహించడం జరిగినది. మరియు ఉత్తమ దీూాం ను సత్కరించడమైనది. AERO మరియు తహశీల్దార్, కొయ్యలగూడెం మండలం.

# శ్రీవారి క్షేత్రంలో భక్తుల రద్దీ



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జనవరి 25 ద్వారకాతిరుమల.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో రథసప్తమి సందర్భంగా ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు రాకతో భక్తుల రద్దీ పెరిగింది.గోవింద నామాలతో ఆలయ ప్రాంగణం ఆదివారం మార్మోగింది. వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు.దాంతో క్షేత్ర పరిసరాలు భక్తులతో సందడిగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం ప్రాంతం ,అవినేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్, దర్శనం క్యూలైన్లు, ప్రసాదం టికెట్లు కౌంటర్లు, కళ్యాణకట్ట, ఉచిత ప్రసాద వితరణ క్యూలైన్లు,నిత్య అన్నదానం భక్తులతో రద్దీగా మారాయి. వృద్ధులు, దివ్యాంగులను ప్రత్యేక క్యూలో దర్శనానికి అనుమతించారు. భక్తులు గోవిందా నామస్మరణలతో ఆలయ పరిసరాలు శోభను సంతరించుకున్నాయి.
ఆలయ కార్య నిర్వహణ అధికారి వై. భద్రాజి అన్ని విభాగాల్లో పర్యవేక్షిస్తూ భక్తులకు ఏ విధమైనా అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.
ఇంజనీరింగ్ అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు.

# బీచ్ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం: 140 మందికి పైగా లబ్ధి

**జనసముద్రం న్యూస్,**
**బీచ్ రోడ్డు,విశాఖపట్నం,జనవరి26,**
"ఆరోగ్యమే మహాభాగ్యం – నడకతోనే ఆరోగ్యం" (Health is Wealth ` Walk Your Way to Health) అనే నినాదంతో సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే బీచ్ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ (డిస్ట్రిక్ట్ 101) ఆధ్వర్యంలో ఈరోజు ఉదయంఘనంగాఉచితవైద్య శిబిరం నిర్వహించింది.
ఆదివారం ఉదయం 6 గంటలకు సంస్థ గౌరవ అధ్యక్షులు శ్రీ సి.హెచ్. శ్రీరామమూర్తి గారు ఈ మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ శిబిరానికి చినగదిలిలోని రెయిన్బో హాస్పిటల్ వారు సాంకేతిక సహకారాన్ని అందించగా, ప్రముఖ సామాజిక సేవాకర్త, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సి. శ్రీనివాసరావు గారు రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.
శిబిరానికి వచ్చిన సుమారు 140 మందికి పైగా




వాకర్స్ మరియు స్థానికులకు బీపీ (ద్రీ), షుగర్ మరియు ఇతర సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను సూచించారు.
ఆరోగ్యకరమైన జీవనశైలిపై డాక్టర్ గారు పలు సూచనలు చేశారు.
వైద్య సేవలు అందించిన డాక్టర్ శ్రీనివాసరావు గారిని మరియు హాస్పిటల్ సిబ్బందిని అసోసియేషన్ ప్రతినిధులు శ్రీ బొట్టా వేణుగోపాలరావు, శ్రీ లక్ష్మీజీ, శ్రీ ఎస్.పి.వై. నాయుడు మరియు శ్రీ భానుమూర్తి గార్లు శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.
కార్యక్రమం చివరలో అసోసియేషన్ కార్యదర్శి శ్రీ దండు నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ..
ఈ శిబిరాన్ని విజయవంతం చేసిన వాకర్స్ సభ్యులకు, సహకరించిన అల్లూరి విజ్ఞాన కేంద్రం ప్రతినిధి శ్రీ కామేశ్వరరావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు భవిష్యత్తులోనూ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ముగిసిన బాలాజీనగర్ తండా వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవం



**జనసముద్రంన్యూస్, పిఏపల్లి మండలం,**
**నల్గొండ జిల్లా, జనవరి 25;**
బాలాజీ నగర్ లో కొలువై ఉన్న వెంఃటేశ్వర స్వామి వారి కళ్యాణం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆ వెంకటేశ్వరుడు గర్భగుడిలో కొలువై ఉండి భక్తుల యొక్క విశేష సేవలను అందుకోవడం జరిగింది. తండా గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల వారు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని మొక్కుబడులు తీర్చుకున్నారు.
ఆలయం ప్రాంగణంలో స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం స్వామి వారిని గ్రామంలోని పుర వీధుల్లో ఊరేగించటం జరిగింది. ఆలయం లోపల అగ్నిగుండం ఏర్పాటు చేశారు. భజన బృందం వారిచే భజనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. వారు స్వామి వారి గీతాలను ఆలపిస్తూ భజనలు ఆలపించారు. స్వామి వారి జాతర సందర్భంగా భారీ ఎలక్ట్రిక్ ప్రభ, చిన్నపిల్లల డాన్స్ లు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం 1గం. నుండి రాత్రి 10 గంటల వరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దేవాలయం ను, దేవాలయం గోపురాన్ని విద్యుత్ లైట్లతో అలంకరించారు.

# గణతంత్ర వేడుకలకు ముస్తాబైన మదనపల్లి:
## పోలీసుల సాహస విన్యాసాలను పరిశీలించి, దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ









- **కళ్ళు కట్టి ఆయుధాల విడదీత, అమరిక.. పోలీసుల మాబ్ ఆపరేషన్ విన్యాసాలు అద్భుతం.**
- **జేసీ శ్రీ శివ్ నారాయణ శర్మ ఐఏఎస్ తో కలిసి పరేడ్ రిహార్సల్స్‌ను పర్యవేక్షించిన ఎస్పీ.**
- **గుర్రపు స్వారీ, డాగ్ స్క్వాడ్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణ.**

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 25:**
అన్నమయ్య జిల్లా నూతన కేంద్రమైన మదనపల్లిలో తొలిసారిగా జరగనున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధమైంది. బీటీ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించిన తుది విడత పరేడ్ రిహార్సల్స్‌ను జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ , జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీ శివ్ నారాయణ శర్మ ఐఏఎస్ తో కలిసి సందర్శించారు.
ఈ సందర్భంగా పోలీసులు ప్రదర్శించిన సాహస విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.
జనవరి 26న బీటీ కళాశాల పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏఆర్, సివిల్, ఉమెన్ పోలీస్ బలగాలు, ఎక్సైజ్ పోలీసులు, హోంగార్డ్స్, ఎన్సీసీ, మరియు స్కౌట్ విభాగాలు నుండి 10 ప్లాటూన్ లు మరియు రిజర్వ్ ఇన్స్పెక్టర్ యం. పెద్దయ్య పరేడ్ కమాండర్ గా నిర్వహించిన కవాత్ రిహార్సల్ ను జేసి తో కలిసి జిల్లా ఎస్పీ పరిశీలించారు. రిహార్సల్స్ లో భాగంగా ముందుగా గౌరవ వందనం స్వీకరించారు, జాతీయ పతాకం ఆవిష్కరించారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి పోలీసు బలగాల పరేడ్ ను కూడా పరిశీలించి కవాత్ ను నిర్వహించడంలో కొన్ని సూచనలు, మెళుకువలు సూచించారు.
వేడుకలకు హాజరయ్యే ముఖ్యఅతిథులు, ప్రజానీకానికి దేశ ఉన్నతిని చాటేలా పోలీస్ పరేడ్ సాగాలన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో రెట్టించిన ఉత్సాహంతో కవాతు ప్రదర్శన చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. వీటితో పాటు పోలీసులు ప్రదర్శించిన ప్రత్యేక విన్యాసాలు అందరినీ అబ్బురపరిచాయి.
కళ్ళకు గంతలు కట్టుకుని అత్యంత వేగంగా అత్యాధునిక ఆయుధాలను విడదీయడం, తిరిగి అమర్చడం వంటి విన్యాసాలను ఎస్పీ స్వయంగా పరిశీలించి సిబ్బంది నైపుణ్యాన్ని అభినందించారు.
పోలీసు "వజ్ర" వాహనం, పోలీసు "శక్తి" బృందాల ప్రదర్శన, అల్లర్ల సమయంలో జనాన్ని ఎలా నియంత్రించాలి, ఆత్మరక్షణ ఎలా చేసుకోవాలనే అంశంపై పోలీసులు చేసిన 'మాబ్ ఆపరేషన్' డెమో ఆకట్టుకుంది.
నేర పరిశోధనలో కీలకమైన డాగ్ స్క్వాడ్ విన్యాసాలు, గంభీరంగా సాగిన గుర్రపు స్వారీ ప్రదర్శనలు రేపటి వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకురానున్నాయి.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నూతన జిల్లా కేంద్రంలో జరుగుతున్న తొలి వేడుకలు కావడంతో ప్రజల్లో దేశభక్తి పెంపొందేలా, పోలీసు శాఖ ప్రతిష్ట పెరిగేలా ప్రదర్శన ఉండాలని పేర్కొన్నారు. మైదానానికి వచ్చే ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండాబందోబస్తునిర్వహించాలనిఆదేశించారు.
కార్యక్రమానికి విచ్చేసే ప్రముఖులు, ప్రజలు మరియు విద్యార్థులకు తాగునీరు, గ్యాలరీ సీటింగ్, పార్కింగ్ విషయంలో ఎటువంటి అసౌకర్యం కలగకూడదని అధికారులను అప్రమత్తం చేశారు.
రెవెన్యూ మరియు ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడా లోటు రానీయకూడదని స్పష్టం చేశారు.
"పోలీసుల కవాతు మరియు విన్యాసాలు దేశ భద్రత పట్ల ప్రజల్లో నమ్మకాన్ని కలిగించాలి. రేపటి వేడుకల్లో రెట్టింపు ఉత్సాహంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయండి." అని ఎస్పీ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి ఐఏఎస్, మదనపల్లి డిఎస్పి ఎస్. మహేంద్ర, ఆర్ఐలు, సీఐలు మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సూర్య , చంద్ర ప్రభ వాహనం పై ఊరేగిన శ్రీనివాసుడు.






**జనసముద్రం న్యూస్**
**ఏలూరు జిల్లా జనవరి 25 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రంలో రథసప్తమి సందర్భంగా శ్రీవారు ఆదివారం సూర్య ప్రభ వాహనంపై క్షేత్ర పురవీధుల్లో ఊరేగారు.తిరువీధి సేవ భక్తులకు నేత్రపర్వమైంది. తొలుత ఆలయ ఆవరణలో సూర్య ప్రభ వాహనంపై స్వామి, అమ్మవార్లను అర్చకులు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి హారతులిచ్చారు. అనంతరం శ్రీవారి వాహనం ఆలయ ప్రధాన రాజగోపురం మీదగా క్షేత్ర పురవీధుల్లో కోలాట నృత్యాలు ,మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో స్వామివారిని దర్శించుకున్నారు. రాత్రి చంద్ర ప్రభ వాహనంపై శ్రీనివాసుడు క్షేత్ర పురవీధుల్లో ఊరేగారు. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు.

## 16వ నేషనల్ ఓటరు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ కొండలు






**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జనవరి 25;**

25.1.2025 అనగా ఆదివారం 16వ నేషనల్ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు బత్తుల ఏడుకొండలు (బీసీ కొండలు) ఓటర్లకు ఓటరు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18సం.లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా గా నమోదు కావాలన్నారు. ప్రజాస్వామ్యం లో ఓటే మనిషి కి ఆయుధం అని, ఓటు హక్కు తో ప్రజాస్వామ్యంలో తమకు నచ్చిన నాయకున్ని ఎన్నుకోవచ్చున్నారు. కావున ప్రతి 18సం.లు నిండిన వారు ఓటు కోసం తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

## చేగొండపల్లిలో జాతీయ ఓటరు దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, జనవరి 25,**

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పోలవరం మండలంలోని చేగొండపల్లి గ్రామంలో గల ఆశ్రమం పాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేయించుకోవాలని ఆమె అన్నారు. అనంతరం చేగుంటపల్లి గ్రామానికి చెందిన సీనియర్ ఓటర్ కమ్మర మల్లమ్మ ని శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్కొవ్వాసు జగదీశ్వరి,విఆర్వో రమాదేవి, ఉపాధ్యాయులు ,విద్యార్థులు, వీఆర్ఏ మరియు స్కూల్ ప్రెసిడెంట్ యువ నాయకులు, కూటమి నాయకులు, బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

## తార్నాక లో జరిగిన జువెలరీ మీటింగులో పాల్గొన్న జై భీమ్ టీం

**జనసముద్రంన్యూస్, జనవరి 25;**

తెలంగాణ రాష్ట్రం లోని సికింద్రాబాద్ తార్నాకలో ఆదివారం జరిగిన జువెలరీ మీటింగ్ లో జై భీమ్ రాష్ట్ర అధ్యక్షులు పోతుల వెంకటేశ్వర్లు, పూసపాటి అమరలింగయ్య, డి.అంకుల్య, ముంద్రా శ్రీనివాసరావు, హయత్ నగర్ శ్రీనివాసరావు, శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.



## ఉచిత వైద్యశిబిరం 250 మందికి పరీక్షలు





**పుల్లల చెరువు,జనవరి 26 జనసముద్రం న్యూస్.**

మండల కేంద్రమైన పుల్లల చేరువులోని సాధన స్కూల్ లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం లో 250 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని సురేష్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు.సురేష్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు అన్నా.మణికంఠ సురేష్,మృదుల తేజస్విని రోగులను పరీక్షించి,ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వైద్యులు అన్నా.మణికంఠ సురేష్ మాట్లాడుతూ,ఈ ప్రాంత ప్రజలకు వైద్యసేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించామన్నారు.వచ్చే ఏప్రిల్,మే నెలల్లో మరోసారి ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ ప్రాంత పేద ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు వినుకొండ పట్టణం లో అధునాతన సౌకర్యాలతో సురేష్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించానన్నారు.

ఈ ప్రాంత ప్రజలు హాస్పిటల్ కు విచ్చేసి,సహాయ సహకారాలందించాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైద్యులు అన్నా. మణికంఠ సురేష్,మృదుల తేజస్విని లనుపూలమాలలు,శాలువాలతోఘనంగాసన్మానించారు.

ఈ వైద్యశిబిరం సువిజయవంతం చేయటానికి కృషి చేసిన ఆర్యవైశ్య ప్రముఖులకు,గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు ఉచిత వైద్యశిబిరం నిర్వహించటానికి సహకరించిన సాధన స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులుగోపవరపు. గురునాధం,కాసుల.రామదాసు,పువ్వాడ.వంశీకృష్ణ,అన్నా. సుబ్బారావు,గ్రామ పెద్దలు కొర్లకుంట.జానకీరఘు, మెడికొండ.లక్ష్మీనారాయణ,గ్రామస్థులు పాల్గొన్నారు.

## రథసప్తమి ఆదివారం అత్యంత వైభవంగా భక్తుల జేజే ధనాల మధ్య వైభవంగా జరిగిన గోదావరి హారతి





**జనసముద్రం న్యూస్ జనవరి 25**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

భద్రాచలం గోదావరి మాత కు రథసప్తమి ఆదివారం వైభవంగా గోదావరినదిహారతి సమర్పించిన పురోహితులు. వేదమంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.

ఆదివారం నాడు శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి స్నాన ఘట్టాల వద్ద జరిగిన గోదావరినదీహారతి కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ప్రదేశంలోని గోదావరి తీరంలో ప్రతి ఆదివారం గోదావరి నదికి భక్తుల సహాయ సహకారాలతో భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామ వజ్జల రవికుమార్ ఆధ్వర్యంలో గోదావరి హారతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు నదిహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని అన్నారు.

అనంతరం పురోహితులు గోదావరి హారతి విశేషాలను ముందుగా వినిపించి, గణపతి పూజ, జైశ్రీరామ్ అలంకారంలో 108 ప్రమిదలతో దీపోత్సవం భక్తులనే స్రుశింప చేసి పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేశారని, పురోహితులు శ్రీరామ అష్టోత్తరం పటిస్తుండగా ఓం శ్రీ రామాయ నమః అంటూ108 సార్లు భక్తులచే శ్రీరామ నామ భజన అనంతరం ముందుగా సీతారామచంద్రస్వామి వారికి12 సార్లు హారతి ఇచ్చిన ఆనంతరం గోదావరి నదికి 21 సార్లు హారతిఇవ్వడం జరిగిందని, లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహాత్కార్యంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందాలనిఆయన అన్నారు.

ఆనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి, వేణుగోపాల్.పార్వతీ దంపతులు సమర్పించిన పులిహోర ప్రసాదం నైవేద్యం పెట్టి భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, డి ఈ రవీందర్, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పురోహితులు ఎంవి శ్రీనివాస్ శర్మ,సురేష్ శర్మ, పవన్ కుమార్ శర్మ, ,కారంబరీ కృష్ణ శర్మ, రామాచార్యులు, తేజ, సౌమిత్రి శేషాచార్యులు, స్వచ్చంద సంస్థలు, భద్రాద్రి కా మహారాజు ప్రతినిధులుమరియుభక్తులు తదితరులు పాల్గొన్నారు. భద్రాద్రి క్లాత్& రెడీమేడ్ అసోసియేషన్ వారు పూజా సామాగ్రిని అందించారు. ప్రతి ఆదివారం గోదావరి హారతి సందర్భంగా ప్రసాదం చేయించే భక్తులు ముందుగాతెలియజేయాలని పురోహితులు తెలిపారు. ఆదివారం రథసప్తమి కావడంతో భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో గోదావరి హారతిని తిలకించి గోదావరి మాతకు, శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి జేజేలు పలికారు.

## రాష్ట్రం పచ్చగా ఉంటే జగన్ రెడ్డికి కడుపు మంట..యాగంటి!!

### రాష్ట్ర అభివృద్ధి మీద విషం చిమ్ముతున్న జగన్ రెడ్డి..యాగంటి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 25;**

మాచర్ల పట్టణంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించిన యాగంటి మల్లికార్జున రావు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ... బెంగుళూరు ఎలహంక ప్యాలెస్ లో విశ్రాంతి తీసుకుంటూ అప్పుడప్పుడు చుట్టం చూపుగా ఆంధ్ర రాష్ట్రానికి వచ్చి కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి కడుపు మంటతో ప్రజలు తనను ఎక్కడ మర్చిపోతారని భయంతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల మీద తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పు తప్పుదారి పట్టించాలని జగన్ రెడ్డి చేస్తున్న కుటీల నీతిని ప్రజలను నమ్మే పరిస్థితి లేదు అని వెల్లడించారు. దేవతలు నడయాడిన ప్రజా రాజధాని లో నిర్మిస్తున్న నిర్మాణాల మీద కూడా కూటమి ప్రభుత్వం అధిక ఖర్చు చేస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నాడని చదరపు అడుగు కి రాజధానిలో కేవలం 5000 నుంచి 6000 రూపాయలు మాత్రమే ఖర్చు పెడుతుందని వెల్లడించారు. వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి జల్సాల కోసం పబ్జి ఆటలు ఆడుకోవడం కోసం రుషికొండ మీద నిర్మించిన ప్యాలెస్ చదరపు అడుగుకి 15,600 ఖర్చు పెట్టింది నిజం కాదా ఇది రాష్ట్ర ప్రజలు మొత్తం తెలిసిందే కదా అని అంటే దాదాపుగా 580 కోట్లు ప్రజాధనాన్ని తన విలాసలా కోసం జగన్మోహన్ రెడ్డి ఖర్చు పెట్టింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు..?? అమరావతిని ప్రపంచం మెచ్చేలా భారతదేశం గర్వపడేలా నారా చంద్రబాబునాయుడు నిర్మిస్తున్నారని తెలిపారు.

కూటమి పార్టీలు అధికారం లోకి వచ్చిన తర్వాత నారా చంద్రబాబు నాయుడు కి ఉన్న పరిపాలన, రాజకీయ అనుభవంతో వెంటిలేటర్ మీద ఉన్న ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో మెరుగుపరుస్తూ చక్క దిద్దుతున్నారని తెలిపారు.

చంద్రబాబు 2019 నాటికి పోలవరం ప్రాజెక్టు 71 % పూర్తి చేస్తే జగన్మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాల అధికారంలో కేవలం 3% పర్సంటేజ్



చేశాడు అని వెల్లడించారు.. 2024 లో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం ప్రాజెక్టుని పరుగులు పెట్టిస్తున్నారు అని 2027 మార్చి నాటికి పూర్తి చేసి పోలవరం ప్రాజెక్టుని జాతికి అంకితం చేయాలని నిబద్ధతో పని చేస్తున్నాడు చంద్రబాబు అని వెల్లడించారు..

జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తన క్రెడిట్ చోరీ చేశారు అని గగ్గోలు పెడుతున్నావ్ జగన్ రెడ్డి! ఏమిటి చంద్రబాబు నీ క్రెడిట్ చోరీ చేసింది??

1వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్రాన్ని గంజాయి వనంగాతయారుచేశావు..నారా చంద్రబాబునాయుడు ఈగల్ టీంను ఏర్పాటు చేసి గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేసినందుకు క్రెడిట్ చోరీ చేశారు అనాలా జగన్ రెడ్డి..

2. జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచి రాష్ట్ర ప్రజలను పిప్పి పిండి చేశాడు. జగన్ రెడ్డి అని కానీ చంద్రబాబు విద్యుత్ ఛార్జీలు భారీగా తగ్గించి రాష్ట్ర ప్రజలకు ఉపశమనం లభించేలా చేశారు అందుకు క్రెడిట్ చోరీ అనరా జగన్ రెడ్డి.

3.గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో కల్తీ మందు, మైన్స్, శాండ్ ,ఇలా అన్నిట్లల్లో దోపిడీ చేసింది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కదా అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు తన క్రెడిట్ ను చోరీ చేస్తున్నాడని గగ్గోలు పెడుతున్న జగన్ రెడ్డి నీకు ఉన్న క్రెడిట్ ఏమిటి ల్యాండ్ మాఫియా, గంజాయి మాఫియా, డ్రగ్స్ మాఫియా నీ దగ్గర ఉంచుకో అలాంటి క్రెడిట్ మా చంద్రబాబు నాయుడు కు అవసరం లేదు అని జగన్ మోహన్ రెడ్డికి చురకలు అంటించారు.

4.రాష్ట్రంలో ఉన్న రైతు సోదరుల పట్టాదారు పాస్ పుస్తకాలు మీద నీ బొమ్మ వేసుకొని పంపిణీ చేస్తే నారా చంద్రబాబు నాయుడు రాజముద్ర తో రాష్ట్ర ప్రజలకు పంపిణీ చేయడమే క్రెడిట్ చోరీ అనలా జగన్ రెడ్డి. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి భక్తులు పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డూని పాలే లేని కల్తీ నెయ్యితో, రసాయనాలతో కల్తీ చేసిన జగన్ రెడ్డి & కో ఆ పాపకార్యం ద్వారా రూ.250 కోట్ల స్కామ్ చేసింది నిజమే అని ఇది వాళ్ళో వీళ్లో చెప్పిన మాట కాదు అని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తు చేసి నిగ్గు తేల్చిన పచ్చి వాస్తవం కదా అని వెల్లడించారు.

పారిశ్రామికవేత్తలకు రియల్ టైంలో( స్పీడ్ అప్ బిజినెస్ ) అనుమతులు ఇస్తూ ఏపీకి బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చారు చంద్రబాబు అని, భారతదేశానికి వచ్చే పెట్టుబడులలో 25% ఒక ఆంధ్ర రాష్ట్రానికి వచ్చాయని ఎంతో శుభసూచకమని అది కేవలం నారా చంద్రబాబు నాయుడు గారి మీద ఉన్న నమ్మకంతో వచ్చాయని వచ్చే 20 సంవత్సరాలు కూటమి పార్టీలు అధికారంలో ఉంటాయి అనే దృఢ సంకల్పంతో రాష్ట్రంలోకి 20 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి అని రాష్ట్ర ప్రజలందరూ కూడా కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం, ఆంధ్ర రాష్ట్రానికి వస్తున్న భారీ పరిశ్రమలు, ఆంధ్ర రాష్ట్రంలో భారీగా నిర్మిస్తున్న నీటి పారుదల ప్రాజెక్టుల్ని దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని రాష్ట్ర ప్రజలను కోరారు. జగన్మోహన్ రెడ్డికి ఒక్కసారి అవకాశం ఇచ్చినందుకు ఆంధ్ర రాష్ట్రాన్ని దివాలా తీయించిన వ్యక్తి జగన్ రెడ్డి అని జగన్మోహన్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని రాష్ట్ర ప్రజలు ఎవరు కూడా నమ్మవద్దని నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు.

## స్వామి వివేకానంద సేవా ఆశ్రమంలో అట్టహాసంగా యోగ, మెడిటేషన్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 25;**

స్వామి వివేకానంద చారిట్రబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత యోగ క్లాసులు ప్రారంభించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా మాచర్ల శ్రీశైలం రోడ్డులో గల స్వామి వివేకానంద సేవాశ్రమం నందు 25.01. 2026 అనగా ఆదివారం రోజున మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు స్వామి వివేకానంద చారిట్రబుల్ ట్రస్ట్ ఫౌండర్, ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు ,స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో జనవరి 26 2025న ప్రారంభించిన ఉచిత యోగ, మెడిటేషన్ క్లాసులు నేటితో సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గోవిందరెడ్డి తెలిపారు. ఎంతోమంది ఉచితంగా యోగ, మెడిటేషన్ నేర్చుకొని వ్యాధుల నుండి విముక్తి పొందారని స్వయంగా వారి యొక్క అనుభవాల ద్వారా చెప్పినట్లు ఈ సందర్భంగా గోవింద రెడ్డి తెలియజేశారు.

కాబట్టి ప్రతి ఒక్కరూ యోగా, మెడిటేషన్ లో పాల్గొని ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకుంటారని ఆశిస్తూ రేపటి నుంచి కూడా యధావిధిగానే ఉదయం కరెక్టుగా 7గం.ల నుండి 8 గం.ల వరకు ఉచిత యోగ, మెడిటేషన్ క్లాసులు జరుగుతూనే ఉంటాయని, కాబట్టి అందరు కూడా యోగా, మెడిటేషన్ క్లాసులకు ఆహ్వానితులేని ఈ సందర్భంగా తెలియజేశారు.





చాలామంది నేర్చుకున్నటువంటి వ్యక్తులు ఇంతకు ముందు మేము రోజుకి అనేక రకాలుగా మాత్రలు ఉపయోగించే వారము అని ఈ యోగ,మెడిటేషన్ క్లాస్ లో పాల్గొన్న తర్వాత మేము రోగాల నుండి విముక్తి పొంది చాలా ప్రశాంతమైన జీవనము అనుభవిస్తున్నామని, మహానుభావుడు గోవింద రెడ్డి గురువు ద్వారా మేము ఈ యొక్క ఉచిత యోగా, మెడిటేషన్ క్లాసుల్లో పాల్గొనే ఒక గొప్ప అవకాశాన్ని మాకు కల్పించారని ఈ సందర్భంగా భక్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు పోలిశెట్టి పిచ్చయ్య ,అందుకుల చంద్రయ్య ,ముత్యాల పాపి రెడ్డి, శ్రీహరి,అంగన్వాడి టీచర్ సిహెచ్ రుక్మిణి ,సైదమ్మ ,నాగ శంకర్ రెడ్డి ,గుంటూరు ప్రభావతి ,తాడూరి శ్రీనివాసాచారి ,తాడూరి కళ్యాణి ,ఆర్టీసీ శ్రీనివాసరావు ,టి.ఇందిరా దేవి తదితరులు పాల్గొన్నారు.